# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*




[redacted]


Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
[redacted]



**JUNE 1993**


**Address Correction Requested**

# తెలుగు జ్యోతి

**************************
సంపుటి:10 జూన్ 1993 సంచిక: 6
**************************

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళా సమితి



**Board of Trustees 1992 & 1993**

*President*
Dr. Murty P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
P: (201) 334-4586
F: (201) 334-9086

*Vice President*
Mrs. Nirmala Kocherlakota
(908) 805-0674

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Satyam Srikonda
P: (201) 423-4444
F: (201) 423-4459

**Committees**

*Annual Events*
Dr. Sanyasiraju Kalidindi
(908) 985-0577

*Membership Services*
Lakshmi Karra
(908) 906-8950

*Special Programs*
Dr. K. Srinivasa Rao
(212) 792-6210

*Community Affairs*
Mangala Gouri Manikonda
(609) 275-7045

*Youth Activities*
Mrs. Kalpana Chamarti
(201) 473-0798

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908) 463-0876
F: (908) 463-1221


పూలతీగె

చిత్రకారిణి:
పి. రాధాకుమారి
విజయవాడ

## మామాట

ఇంకోనెలలో తానా ప్రపంచమహాసభలు జరగబోతున్నాయి. మళ్ళీ హడావిడి. స్నేహితులు, బంధువులు రావడం, పిచ్చాపాటీ కబుర్లు, వేళకు సరిగా తిండి, నిద్రా లేకపోవడాలు, ఇంత దూరం వస్తే ప్రోగ్రాములు సరిగా లేవండి, అంతా పాలిటిక్స్ అనే చప్పరింతలు, అసలు సభలు వేళకు ప్రారంభించలేనివాళ్ళకు ఈ సభలెందుకు అనే వెక్కిరింతలు, స్వలాభం లేకుండా ఉంటే వీటికొరకెందుకు కష్టపడతారు అనే వ్యాఖ్యానాలకు సమయం వచ్చింది. అయినా మనసంస్కృతి, నడవడిక కలిగినవాళ్ళ మధ్య కొన్నిగంటలు కులాసాగా గడపడంకోసం వచ్చేవాళ్ళెంతమందో! ఇదేకదా ఈ సభల ముఖ్యోద్దేశ్యం.

ఈ దేశంలో అమెరికన్ కార్యక్రమాలు ఠంఛన్‌గా, పెద్దహంగులతో చూస్తున్న మనకు, మనం నిర్వర్తించేసభలు పేలవంగా ఉన్నాయనుకోవడం సబబే. ఇక్కడ దేనినైనా నిర్వర్తించవలెనంటే ధనం ముఖ్యం. విత్తంకొద్దీ వైభవం . మనవాళ్లకు ఈ విషయంలో అంత వితరణ లేదు. అందుకనే కార్యకర్తలకు ఎలా చేయాలో తెలిసినా, పై సహాయం లేక తమకు ఓపిక ఉన్నంతవరకే చేసి వదిలేస్తారు. అలాగే సమయానికి ప్రారంభించాలంటే అందరి సహకారం ఉండాలి. అమెరికన్ సభలకైతే సమయానికి వెళ్ళేవాళ్ళే మన సభలనేసరికి వేళకు రానేరారు. కొన్ని సంఘాలు సమయానికి ప్రారంభించే పద్ధతి పెట్టుకున్నా, ఆర్టిస్టులు రెడీగా వున్నా, అడియన్స్ లేక ఆలస్యంగా ప్రారంభించిన కార్యక్రమాలెన్నో!. ఇక్కడి మాదిరి కార్యక్రమాలుండాలనుకునే వాళ్ళు మరి యిక్కడి వాళ్ళ అలవాట్లనెందుకు అలవరచుకోవడంలేదో ఆలోచించవలసినవిషయమే! ఈ కార్యక్రమాల నేర్పాటు చేసినందువల్ల ఎవరూ లాభం పొందడంలేదు. కాపోతే, ఫలానా వాళ్ళు తెలుసా అంటే ఆ తెలుసండీ, బాగా పనిచేస్తారండీ అనే మాట ఒకటే లాభం. ఆ కష్టపడ్డం అమెరికన్ కార్యక్రమాలలో పడ్తే స్థానికంగా కొంత పలుకుబడి సంపాదించవచ్చుకదా అని అనుకోవడం కూడా కద్దు. అయితే ఎందుకీ సభలనుకునేవారికి జవాబు పైనే ఉంది. ఏమైనా ఎందులోనైనా ఏ సభలలోనైనా పాల్గొనండి. తాత్సారం చేయకండి.

ఇట్లు,.... మీ నేస్తం...కి.ర.

## విషయ సూచిక


1. మామాట .................................... 2
2. ఆయుధం..గేయం..శేషం సుప్రసన్నాచార్యులు .................... 3
3. యోగనిద్ర..గేయం...దూసి ధర్మారావు .................... 3
4. From the President .................................... 5
5. సురగానం...గేయం...ధనికొండ వెంకటేశ్వరి .................... 5
6. శిశిరంలో వసంతం..కథ..వై.రఘునాథరావు .................... 7–11
7. హైదరాబాదు లేఖ..ముదిగొండ శివప్రసాద్ .................... 11
8. 20 qns. of the month....VR .................................... 13
9. లోకంలో లేడిపిల్ల.బహుమతి కథ..జాస్తి రామకృష్ణచౌదరి.... 14,15
10. జీవనఝరి..గేయం...తెన్నేటి సుధ .................... 15
11. News and announcements .................................... 17
12. YOUTH CORNER PAGES .......... 19,20,21,22
13. Matrimonials .................................... 23
14. ఆడబాప...గేయం....వకుళాభరణం లలిత .................... 23
15. అమెరికాలో ప్రపంచమహాసభలు...శ్రీనివాస్ .................... 24,25
16. ఆత్మపరిశీలన...కథ...ఎమ్. వింధ్యారాణి .................... 25
17. జననీ...గేయం...నాగలక్ష్మి కొంకపాక .................... 25
18. కావాలి...గేయం...రామరాజు వంశీధర్ .................... 25
19. శాతవాహనుని రాచ్చిప్ప..కథ..ముదిగొండ శివప్రసాద్ ...27–29
20. ఫ్యూన్..కథ..శైలజ .................... 31,33
21. Answers to 20 Questions .................................... 35
22. జయహే...బహుమతికథ..సింహప్రసాద్ .................... 36,37
23. Application Form .................................... 38



**EDITORIAL COMMITEE:** Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.


==============================


ADVERTISEMENT DONATIONS:

Inside Full Page: $300, Half Page: $175, Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.


*******************************************


The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.........
TFAS & TJ Committees.

## ఆయుధం

అహంకారంతో మిడిసిపడుతున్న నీ నేత్రాంచలాల్లో ఏర్పడిన
చీకటి తెరలను మానసిక ఆపరేషన్‌తో తొలగించుకో
నా పాటకు నీ గొంతునిచ్చినప్పుడు,
నా ఊహకు నీ రూపాన్నిచ్చినప్పుడు గ్రహించలేకపోయాను
నీలోని అమానుషత్వాన్ని....
నాతో సహాయాన్ని పొందినప్పుడు, విహారాన్ని సల్పినప్పుడు
చూడలేకపోయాను నీలోని రాక్షసత్వాన్ని
నీలోని ధన, కుల, విద్యాహంకారాలు
నీ కనులకు పొరలను గ్రమ్మరచేస్తున్నాయి.
ఏ అహంకారమన్నా విద్యాహంకారం పనికిరాదని నీకు తెలియదేమో!
అది జీవితాన్ని సర్వనాశనం చేస్తుంది
భవితవ్యాన్ని భంగపరుస్తుంది.
సంగీత సాహిత్యాలు ఏకమవుతాయని లీలగా భావించాను
నా సాహిత్యంలో ఉపశృతి ఉన్నా
నీ సంగీతంలో అపశృతి ఇప్పుడిప్పుడే గోచరమవుతుంది.
నన్నేమో చేయాలని, మోసగించాలని భావించావు
నీకు తెలుసో? తెలీదో? నన్నేమో చేయలేవని
నీవద్ద రుధిరధారలు స్రవింపచేసే కత్తులూ
బాంబులూ ఉండొచ్చు – కానీ నా వద్ద
ప్రణయాన్ని ప్రళయంగా, ప్రళయాన్ని ప్రణయంగా మార్చే
అద్భుతమైన ఆయుధం ఉంది
కలాన్ని మించిన మెషీన్‌గన్ ఎక్కడుంది?
పాళిని తలదన్నే చురకత్తి ఏది?
ఆ ఆయుధమే బయటికి తీస్తే
నీ వర్తమానమే భస్మీపటలమవుతుంది
నీ స్థితియొక్క గతి లయ తప్పుతుంది
నీ భవిష్యత్తే భగ్గుమంటూ నీ పైకి ఉరిమిచూస్తుంది
తస్మాత్ జాగ్రత, జాగ్రత్త!

– శేషం సుప్రసన్నాచార్యులు
*Husnabad, AP*




## యోగనిద్ర

చిటికెడు ముద్దుకు చిట్టీ బుగ్గలు మంకెన పువ్వుల్లు
చిలిపీ పెదవుల విరిసీ విరియని కుంకుమ వన్నెల్లు.

అందమైన ఆ చేతులు అరవిరిసిన అరవిందాలు
సురవందిత చరణాలు అరుణారుణమందారాలు
ముగ్ధమనోహర వదనంతో అర్ధనిమీలిత నేత్రాలు
విశ్వరచనలో లీనమై ఏ మహర్షి ఊహాచిత్రాలో!

చిరుగాలికి కదలాడే సుందరమౌ శిఖిపింఛము
అలతూగున ఊగాడే ఊయలైన వటపత్రము.
ఏమో తెలియని మౌనముద్ర! ఎన్నో తెరవని కావ్యాలు!
ఎంతకాలమీ యోగనిద్ర ఎన్నో తెలియని లోకాలు!

– దూసి ధర్మారావు
*Sringavarapukota, AP*

తెలుగు కళాసమితి న్యూజెర్సీ వారి కార్టూన్ల పోటీలో బహుమతి పొందిన కార్టూన్స్



## PREMIUM AUTO INC.

865 Georges Road
North Brunswick, NJ 08902
Phone: (908) 220-0812

Special Sale

Oil Change: $9.99
Brakes: $59.95 for two
Drum or Disc Brakes

**Come in for Other Specials**

**M. Anjaneyulu (Mel)**
**Proprietor**

---

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

## *NEETHA CORALS*

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

---

తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

## TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

---

## SUNIL V. KOPPAR

(Certified Public Accountant)
(New York & New Jersey)

* Accounting Services for New & Established Business
* Tax Services - Planning, Return Preparation for Businesses & Individuals, Representation in Tax Audits
* Financial Statement Preparation & Certification
* Computer Accounting System - Installation, Training & Support
* Top Notch Experience, Quality Service, Competitive Rates

**Please Call: (908) 679-0479**

**FROM THE PRESIDENT.... June 1993**

**Dear Members/Guests:**

I took lot of space in the May issue, so I will be brief this time. By the time you get a chance to read this, the music and drama program by the children from Vegesna Padmavathi School for Physically Handicapped and the magic show by B.V. Pattabhiram would be over. Our trustees K.V. Rao, K. Srinivasa Rao, and Satya Srikonda worked very hard to make the arrangements for this tour which helped the School for the Handicapped and TFAS too, I thank the three trustees on behalf of TFAS.

Our next program will be the music concert by Padmavibhushan M. Balamuralikrishna planned for July 24 in New Jersey. As soon as we get the confirmation, we will let you know the details. We have decided the date for Deepavali program this year to be November 13. Between the concert on July 24 and Deepavali, there could be one or two programs by the artists from India who would be visiting the TANA convention in July.

We hope you are bringing the youth section of Telugu Jyothi to the attention of your youth members. We need their thoughts and feedback through articles or letters on this section. It is hoped that this section will be a communication vehicle between youth in different parts of the country and youth of different ages, and also between them and us, the older (only by age, but young in thinking!) folks.

Please note that we extended the due date for the nominations for youth awards until September 1, 1993. Many of our youth are modest, so their friends will have to nominate them if they deserve the TFAS award. I hope you will think of a friend to nominate. The criteria for the awards are published again in this issue.

I would like to remind you of the Area Volunteers idea for community help. Please call Gouri, our Chairperson, Community Affairs if you can assist as an Area Volunteer.

**Murty P. Bhavaraju**
**President-TFAS**

తెలుగు కళాసమితి, న్యూజెర్సీ కార్టూన్ల పోటీలో బహుమతి పొందిన కార్టూన్!




భావవీచిక *15*

## 'సుర' గానం

పెద్దోళ్ళ చేతిలో ఇది నాగరీకం
నడిమధ్యోళ్ళ చేతిలో దొంగాటకం
రెక్కాడితేగాని, డొక్క నిండని కూలిబాబు
రూకలు 'సురగంగ'లో పోస్తే మరి –
నమ్ముకున్న వారి కడుపులో ఆకలి
బొంగరాలు తిరగదామరి

కడుపు నిండదు – కాలు నిండదు
దాని పేరే కదా 'సారా' మహమ్మారి
కడుపున వుండది – కదిపి కుదుపుతుంది
కాటికి సాగనంపేదాకా వదలేది కాదుమరి –

మానవ నిర్మిత నరకకూపాలవి
మనుగడ పాలిటి శాపాలు కావా ఇవి–
కల్లుపాకలు మనకొద్దోయ్ బాబు
'సుర'పానాలు మనకసలొద్దోయ్

పిల్లాపాపలతో ఇళ్ళు కలకలలాడాలి
పరిపూర్ణ ఆరోగ్యంతో బ్రతకాలి –
'సారా' మహమ్మారిని తరిమికొడదాం
'సుర'పానాలకు స్వస్తి పలుకుదాం.

–ధనికొండ వెంకటేశ్వరి
*Hyderabad, AP*

**BHAVATH SAI ENTERPRISES**

**For All Your SAREE Needs**

Marriages/Occasions

Kanjeevaram Silks, Mysore Silks, Kosa Silks,

Kalakshetra, Venkatagiri, Paturu, Gadwala etc.

Latest Designs/Wholesale Enquiries Invited

**RANJANI POTHURI**

(908)308 1709 (Evenings)

# *The Fastest Way For Your Savings To Grow...*

# STATE BANK OF INDIA

## Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non-Resident (FCNR) or Non-Resident External (NRE Rupee) accounts.

## Multi-Currency option

FCNR deposits are available in a choice of 4 currencies - US Dollars, British Pounds, Deutsche Marks and Japanese Yen.

## Foreign Currency (Ordinary Non-Repatriable) Deposit Scheme

5-year dollar denominated FCNR deposits repayable in non-repatriable rupees are available with attractive features such as high interest rate and the facility of gifting.

## Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

## It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

## Branches where you need them

When you bank with India, it is not good enough to have branches only in Calcutta, Bombay, Delhi and Madras. Your choice is not restricted to these 4 centers. You can choose from a wide choice of branches where you can open accounts.

## You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; Low service charges for various services
* FCNR and NRE deposits are fully repatriable in dollars

CALL TOLL-FREE 1-800-227-4309
(for deposit schemes)

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57th St.) New York, NY 10022
1-800-227-4309/1-212-735-9600
42-08 Main Street, Flushing, NY 11355 - 1-718-445-3900
**CHICAGO:** 19 South LaSalle Street, Suite 200, Chicago, IL 60603 • 1-800-621-1299/1-312-621-1200
**WASHINGTON:** 2001 Pennsylvania Avenue, Suite 625, Washington DC 20006 • 1-202-223-5579
**(CALIFORNIA SUBSIDIARY)**
**LOS ANGELES:** 707 Wilshire Blvd., 19th Floor, Suite 1995, Los Angeles, CA 90017 • 1-213-623-7250
**ARTESIA:** 17127 Pioneer Boulevard, Suite A, Artesia, CA 90701 • 1-213-865-5009

# శిశిరంలో వసంతం

అతని పేరు సత్యమూర్తి. అతనూ నేనూ కలుసుకోవడం, విడిపోవడం జరిగి తొమ్మిది సంవత్సరాలయింది కాని ఇన్ని సంవత్సరాల కాలమూ, అతన్ని నా మనస్సునుంచి వేరు చేయలేకపోయింది ఆరోజుల్లో అప్పుడే కొండదిగి గమ్యంలేక, దారులు తెలియక బాధ్యతారహితంగా గంతులు వేస్తూ సాగే సెలయేరు నా వయస్సు. సెలయేరు లన్నిటినీ తనలో చేర్చుకుని మైదానంలో నిదానంగా, గంభీరంగా ప్రవహించే మహానది అతని వయస్సు. మా ఇద్దరి కలయిక కాశీ హిందూ విశ్వవిద్యాలయంలో సంభవించింది.

అవి పరీక్ష రోజులు పగలల్లా చదివి, సాయంత్రము విశ్రాంతి కోసం లైబ్రరీవేపు బయలుదేరాను. వసంతాగమనాన్ని సూచిస్తూ కోయిలలు మధురంగా కూస్తున్నాయి. లైబ్రరీవైపు దారికి రెండు వైపులా మామిడిచెట్లు. మామిడిపువ్వుల సువాసన మత్తుగా నా నాసికని సోకుతోంది. చెట్లనిండా లేత మామిడికాయలు గాలికి వూయల లూగుతున్నాయి. అప్పటికి కొద్దిగా చీకటి పడింది. నా కెదురుగా ఒకాయన పుస్తకమొకటి చంకలో పెట్టుకొని మైదానం నుంచి వస్తున్నాడు. నన్ను చూసి చిన్నగా నవ్వి "చీకటి పడింది, అక్షరాలు మరి కనిపించక హాస్టలుకి పోతున్నాను" అన్నాడు తెలుగులో.

"ఒక అరగంటపోతే నేనూ వచ్చేస్తాను. రండి కాస్సేపు అలా తిరుగుదాం" అన్నాను.

తోవలో "మీరు ప్రయివేటుగా కూర్చుంటున్నారా పరీక్షకి ?" అన్నాను.

"అవునండి. చాలా సంవత్సరాల క్రితం ఈ పరీక్షల్లో కూర్చొని తప్పేను. మళ్ళీ ఇన్నాళ్ళకి పూర్తి చెయ్యాలని బుద్ధిపుట్టి ఈ ముసలి కాలంలో మీతో పోటీ పడటానికి వచ్చేను" అన్నాడు నవ్వుతూ. అతను చాలా హాయిగా హృదయంలోంచి నవ్వుతాడు, నన్ను అయస్కాంతంలా ఆకర్షించిందా నవ్వు.

"అదేమిటండోయ్! అప్పుడే ముసలివాణ్ణయేనంటున్నారు ? భలే వారే!" అన్నాను.

"మీ వయస్సుతో పోలిస్తే ముసలివాణ్ణే. నా కిపుడు నలభయి ఏళ్లున్నాయి. కొందరు ఎంత వయసు వచ్చినా ఇంకా లేతగానే కనుపిస్తారు. నాకా అదృష్టంలేదు. నన్ను ఎవరయినా చూడగానే నిశ్చితంగా ఇతనికి నలభయి ఏళ్ళు ఉంటాయి. అని అంచనా కట్టేస్తారు అవునా మరి ?" అన్నాడు.

"కావచ్చు, కాని నలభయి ఏళ్ళకే...." నసిగేను.

"మీ రన్నది బోధపడింది. నలభయి సంవత్సరాలకి జీవితం ప్రారంభించిన వాళ్ళున్నారు. నాలాటి వారు జీవితంలోని అన్ని పాఠాలని నేర్చేసుకుని తల పూర్తిగా నెరిసినవాళ్ళూ ఉన్నారు .... క్షమించండి. నా మాటలతో మిమ్మల్ని ఎటో లాగుతున్నాను. నా వయస్సు మీ కొచ్చేసరికి ఇంకా ఇరవై సంవత్సరాలు పడుతుంది. అప్పటి చింత ఇప్పుడెందుకు, ప్రస్తావన మానేద్దాం" అన్నాడతను.

"మీ రెక్కడనుంచి వస్తున్నారు?" అన్నాను.

"అలహాబాదు. అక్కడొక ప్రయివేటు రోడ్ ట్రాన్సుపోర్టు కంపెనీలో మేనేజరుగా ఉన్నాను. నా పేరు సత్యమూర్తి."

నేను కూడా నా పరిచయం చెప్పుకున్నాను.

"నేను తెలుగువాణ్ణని మీకెలా తెలుసు?" అన్నాను.

"మీరు ఆంధ్రా మెస్‌లో భోజనం చేస్తుంటే చూసేను" అన్నాడు. ఆ రాత్రి నాతోనే భోజనం చెయ్యమన్నాను.

అలా ప్రారంభమైన మా పరిచయం పరీక్షలు పూర్తయ్యేసరికి గాఢంగా అల్లుకుంది పరీక్షయిపోయిన మర్నాడు ఆయన ప్రయాణం. అలహాబాదు పోయే బండిలో ఆయనకు వీడ్కోలు ఇచ్చేను. "మళ్ళీ ఎప్పుడు దర్శనం ?" అన్నాను.

"మీ రెప్పుడు తలుచుకుంటే అప్పుడే. అలహాబాదుకి కాశీకి ఎంత దూరమని? ఇక్కడ మీరుచూపిన ఆదరణకి చాలా థాంక్స్" అన్నాడతను.

"థాంక్స్ చెప్పుకోవాల్సింది నేను. మీరు పొగడ్త అనుకోకండి, ఈ పదిరోజులూ మీ దగ్గర పుస్తకాల్లో లేని విషయాలు చాలా నేర్చుకున్నాను" అన్నాను.

"అలహాబాదు రండి, మీ చదువు పూర్తి చేసేస్తాను" అన్నాడు నవ్వుతూ.

వేసవి సెలవుల్లో నేను దక్షిణదేశ యాత్ర పెట్టుకున్నాను. తీర్థయాత్రల్నీ, పాత పరిచయాల్నీ కలుపుకు టూరు చేసిన ప్రయాణాల్లో విశేషాల్ని ఆయనకు రాస్తుండేవాణ్ణి. శలవలు పూర్తయ్యాయి మళ్ళీ విశ్వవిద్యాలయంలో నా ఆఖరు సంవత్సరం చదువుకోసం కాశీకి చేరుకున్నాను. నేను హాస్టలులో దిగిన మర్నాడు ఆయనకి మరో ఉత్తరం రాసేను. నాలుగోనాడు జవాబు వచ్చింది.

"... మీ దక్షిణ దేశయాత్ర ఉత్తరాలు చదువుతూంటే నాకు ఏనుగు నలుగురు గుడ్డివాళ్ళూ కథ జ్ఞాపకం వచ్చింది "బెజవాడలో హోటల్ వసతి సరిగా కుదరలేదు. బ్లూ మౌంటెన్ ఎక్స్‌ప్రెస్‌లో రిజర్వేషను దొరకలేదు. బెంగుళూరు నుంచి మైసూరుకు రానూపోనూ నూట పది రూపాయలు టాక్సీవాడు తీసుకున్నాడు. తిరుమలలో దేవుడి దర్శనం చేస్తూంటే నా జేబులోని పర్సు ఎవడో కొట్టేశాడు. నా అదృష్టం బాగుండి అందులో అయిదు రూపాయలే ఉన్నాయి కాబట్టి బ్రతికిపోయేను" అంటూ రాసేరు. అదే బహుశః ఏ సౌందర్యోపాసకుడే అవుతే బెజవాడలో సంధ్యా సమయాన కృష్ణానదీ తీరాన్ని వర్ణించేవాడేమో! హంపీ శిధిలాలని చూస్తుంటే గతించిన ఆంధ్రచరిత్ర జ్ఞప్తికి వచ్చి కళ్ళు చెమర్చేయి అనీ, మైసూరులో బృందావన్ గార్డెన్స్ దేవలోకంలోంచి దిగి వచ్చిన నందనవనంలా ఉందనీ రాసేవాడేమో! తిరుమలకొండ మీద నుంచి కనిపించే చంద్రగిరివైపు లోయలోని ప్రకృతి సౌందర్యాన్ని పొగిడేవాడేమో!

"ఇప్పుడు మీరు నన్ను అడగబోయే ప్రశ్న నాకు తెలుసు. 'అయితే సత్యమూర్తిగారూ! మీరయితే ఏంచేసేవారూ?' అనిఅంతేకదూ? చిన్నతనం నుంచి నాకు జీవితంలోని తమాషాని చూడటం అంటె భలే సరదాగా ఉండేది. ఏవడయినా కల్లు తాగేసుంటే వాడెలా మాట్లాడతాడో, ఎలా తూలుతాడో చూసేవాణ్ణి. ఎక్కడయినా పెళ్ళి జరుగుతుంటే పెళ్ళి పందిరిలో కూర్చున్న వాళ్ళ మాటలన్నీ వింటుండేవాణ్ణి ఒకసారి ఎవరో ఖూనీ చేస్తే వాడెలా వుంటాడో చూద్దామని మా ఇంటికి రెండు మైళ్ళ దూరంలో ఉన్న పోలీసుతాణాకి పరుగుత్తేను. మా వూరికి సర్కసు వచ్చింది. అందులో బఫూను వేషం వేస్తున్న ఒకాయనతో స్నేహం చేసేను. సర్కస్ మా ఊళ్లో వున్నన్నాళ్లూ ఆ సర్కస్ వాళ్ళ దేరాలలోనే అస్తమానం వుండే

యర్రగుంట్ల రఘునాథరావు
EDISON, NJ

వాణ్ణి. నాది అదోక తృష్ణ. మీరు దక్షిణ దేశమంతా తిరుగుతున్నారని విని అసూయపడ్డాను. ఆ అవకాశం నాకు దొరికితే ఎంత బాగుండని బహుశ మిమ్మల్ని విసిగిస్తున్నానేమో! ఇక ఆపేస్తాను. ఈ ప్రవాసంలో సర్వ పద్ధ్య తెలుగులో వుత్తరాలు వస్తూంటే అదో వుత్సాహంగా వుంటుంది.

మీ మిత్రుడు...."

ఆ లేఖ చదివిన తర్వాత నా వుత్తరాల ధోరణి మార్చేను, ఆయన చాలా వుత్సాహంగా జవాబులు రాసేవాడు. దసరా పండుగ తర్వాత నా జవాబులు కొంచెం ఆలస్యంగా రాసేవాణ్ణి. సంక్రాంతి తర్వాత తీరుబడి లేక అతనికి ఒక వుత్తరం కూడా రాయలేదు. యూనివర్శిటీ పరీక్షలు అయిపోయిన మర్నాడు ప్రయాణానికి సిద్ధమవుతూంటే అతని దగ్గరనుంచి ఒక లేఖ వచ్చింది.

"....మీరు పేపర్లన్నీ చాలా బాగా రాసి వుంటారని ఆశిస్తాను. మీరు ఈ సెలవు శలవుల్లో తప్పక అలహాబాద్ రావాలి. మీతో నాకు చాలా పనుంది. ఆ అవసరమేమిటో మీరీ ఊరు వచ్చాక చెబుతాను. మీ రాక కోసం వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తూ.... మీ మిత్రుడు" మరింకేమీ లేదు. ఏ బండిలో వస్తున్నానో అతనికి ముందుగా ఉత్తరం రాసి అలహాబాదు ప్రయాణమయేను.

ప్లాటుఫారంమీద రైలు ఆగగానే నాకు మొట్టమొదట కనిపించింది అతని ముఖం. చిరునవ్వుతో చెయ్యి వూపేడు. అతని పక్కనే ఒకామె నిల్చుని ఉంది. కోలముఖం, నవ్వుతున్న విశాలనేత్రాలు, నిశీధివంటి కను పాపలు—నా జీవితంలో అంతటి, అందమైన స్త్రీని నే నిదివరకు చూడలేదు. సిగ్గు విడిచి ఆమె వైపు అలా చూస్తూ నిల్చుండి పోయేను.

"ప్లాటుఫారం మీదకి దిగండి. సామాను దింపిస్తాను" అని వినిపించిందాయన గొంతుక. నేనా ఉన్మత్తతలోంచి తేరుకుని కిందకి దిగేను. "ఈమె నా మరదలు. పేరు సీత" అని ఆమెను పరిచయం చేసేడు సత్యమూర్తి.

"నమస్కారం" అన్నాను,

"నమస్కారం" ఆ గొంతుక నా మనస్సులో ఒక మోహనరాగాన్ని మేలుకొలిపింది.

టాక్సీలో ఆయన ఇంటికి వెళ్ళేం. నా సామాను ఒక గదిలో పెట్టించేడు. పక్క గదికీ ఈ గదికీ మధ్య ఒక తెర ఉంది. ఆ తెరవైపు చూస్తూ "ఇదుగో....మా స్నేహితుణ్ణి తీసుకొచ్చాను" అన్నాడు.

"నీళ్ళు వేడి చేయించేను. స్నానం చేయమనండి" అని ఒక స్త్రీకంఠం వినిపించింది, లోపలి నుంచి. నేను స్నానం చేసేక ఆయనా, నేనూ భోజనానికి కూర్చున్నాం. సీత మా ఇద్దరికీ వడ్డించింది. వడ్డించినప్పుడల్లా ఆమె చేతుల్ని చూసేవాణ్ణి. భోజనానంతరం "వంట ఎలాగుంది?" అని అడిగేడు.

"అమృతం లాగుంది." అన్నాను సీత వైపుచూస్తూ. ఆమె నవ్వింది. "భేష్, తెలుగువంట అమృతంలాగుంది అన్నవాణ్ణి ఇన్నాళ్ళకి చూసేను. నా హిందూస్తానీ స్నేహితుల్ని ఎవర్నడిగినా హాలహలం లాగుంది అంటారు. సీతా! నీ వంటని మెచ్చుకున్నవాడు ఇన్నాళ్ళకి ఒక తను కనిపించేడు" అన్నాడు. టేబిలు మీద రెండు మామిడి పళ్ళరసంగ్లాసు లున్నాయి ఇద్దరం చెరోగ్లాసూ ఎత్తి ఖాళీ చేసేం.

"అమృతం!" అన్నాడతను. "పో బావా!" అని ఆమె లోపలకి పారిపోయింది. ఇద్దరం గ్లాసులు ఖాళీ చేసేం.

"ఎలాగుంది?" అన్నాడు.

"చాలా తియ్యగా ఉంది" అన్నాను.

"అయితే పెళ్ళి చేసుకుంటావా?"

నాకు పొలమారింది. తలమీద చేతితో గట్టిగా రెండుసార్లు కొట్టుకున్నాను. పెళ్ళికూతురులా తలవంచుకున్నాను.

"ఇదే మీ కుర్రాళ్ళతో వచ్చిన చిక్కు. ఏ షాక్ వచ్చినా తట్టుకోలేరు. సరే కాస్సేపు ఆలోచించుకో. ఏకవచన ప్రయోగం ఎలాగూ చేసేను కాబట్టి అలాగే ఇక మీదట నిన్ను పిలుస్తాను. సాయంత్రం మళ్ళీ మాట్లాడుకుందాం" అని వెళ్ళిపోయేను.

పడుకున్నాను గాని నిద్రపట్టలేదు. ఆ రోజేమిటి! తర్వాత వారం రోజులూ నాకు సరిగ్గా నిద్రపట్టలేదు. ఎనిమిదో రోజు సాయంత్రం ఇద్దరం ఒక పార్కులో కూర్చున్నాం.

"నువ్వెందుకూ పనికిరావు" అన్నాడు,

"ఏం?" అన్నాను.

"నిన్ను పెళ్ళి చేసుకుంటుందో లేదో సీతని అడిగావా?"

"లేదు."

"మరేం చేస్తున్నావు ఈ వారం రోజులూ? అన్నాను కదూ ఈకాలం కుర్రాళ్ళు ఎందుకూ పనికిరారని! ఇదే నేనైతేనా...."

"నాకు ధైర్యం చాలడం లేదండీ" అన్నాను.

అతను నిట్టూర్పు విడిచేడు. "సరే అయితే రేపు ఎగ్జిబిషనుకి వెళదాం అక్కడ మీ ఇద్దర్నీ వదిలేసి నేను ఇంటికి పోతాను. ఏవేవో ప్రేమ కబుర్లు చెప్పు. అప్పుడప్పుడు చేతులు కలుపు. ఆమె ఎంత అందంగా ఉందో పొగుడు. ఆమెకో చీర కొనిపెట్టు. తర్వాత సంగతి చూద్దాం" అన్నాడు.

మర్నాడు సాయంత్రం తన గది వైపు చూస్తూ "ఇదిగో .... మేము ఎగ్జిబిషన్‌కి వెళుతున్నాం. వచ్చేసరికి కాస్త ఆలస్యం అవుతుంది" అన్నాడతను. గదిలోంచి "సీతా! ఆ నెక్లెస్ ఒక్కటే పెట్టుకో జాగ్రత్త. ఈ ఎగ్జిబిషనులో రద్దీ ఎక్కువగా వుంటుంది" అని లోపలనుంచి అతని భార్య గొంతు వినిపించింది.

"అలాగే అక్కయ్యా" అంది సీత.

"మీరోమాటు లోపలకి రండి" అందామె. సత్యమూర్తి గదిలోకి వెళ్ళేడు. వారం రోజులయింది. నేనింత వరకు ఆమెను చూడలేదు. ఇతడి మరదల్ని నేను పెళ్ళిచేసుకోవాలి భార్యని మాత్రం నేను చూడకూడదు. ఏం ఆదర్శం! అనుకున్నాను. సత్యమూర్తి గది బయటకు రాగానే—

"ఆమె రారా?" అన్నాను అమాయకంగా ముఖం పెట్టి. అతను కొంచెం తత్తరపాటు చెందేడు.

"ఎవరు? ఓహో! మా ఆవిడా? ఆమెకు వంట్లో బాగులేదు. పదండి పదండి" అన్నాడు హడావుడిగా ముందుకు నడుస్తూ. ఎగ్జిబిషనులో జన సమ్మర్దం ఎక్కువగానే ఉంది. ఒకఅరగంట అటూ ఇటూ తిరిగేమో లేదో సత్యమూర్తి మరి కనిపించలేదు.

"బావేడి?" అంది సీత.

"ఏమో!" అన్నాను నేను. "సత్యమూర్తిగారూ!" అని గట్టిగా రెండుసార్లు కేకవేసేను. అటూ ఇటూ వెదికేం ఆయన కనిపించలేదు. "మీ బావ లేకపోతేనేం? నేనున్నానుగా! మనిద్దరం హాయిగా తిరుగుదాం పద" అని అందామని నోరు విప్పి "పోనీ! ఇంటికి పోదామా?" అన్నాను నీరసంగా.

"ఎందుకూ? మీ సరదా అంతా చెడిపోతుంది. మనిద్దరం తిరుగుదాం పదండి" అన్నది సీత.

"అయితే ఉప్పూ, మిరపకాయలు తీసుకొచ్చేదా?

"అక్కర్లేదు. నేనీ వూళ్ళో ఉన్నన్నాళ్ళూ, మీరెన్ని సార్లు దిష్టి తీయించుకున్నా లాభం లేదు."

"మీరు కదుల్తారా, కదలరా?"

"కదులుతున్నా హుజూర్!"

సినిమా అవుతూంటే ఆమె చేతిమీద నా చెయ్యి ఉంచేను. మెల్లగా ఆ చేతిని వెనక్కి తీసేసుకుంది. కాస్సేపయేక ఆమె భుజం మీద నా చెయ్యి వేసేను.

"మీరిలా అల్లరిచేస్తే నే నింటికి వెళ్ళిపోతాను" అంది మెల్లిగా. చెయ్యి వెనక్కి తీసుకోక తప్పలేదు. సినిమా అయిపోయిన తర్వాత నేను బింగమూతితో హాలు బయటకి నడిచేను. ఆమె నావైపు జాలిగా చూసింది. ఇంటికి వచ్చేదాకా తోవలో నాతో ఏదేదో మాట్లాడాలని ప్రయత్నం చేసింది. నేను జవాబియ్యలేదు. సత్యమూర్తి యింకా ఇంటికి తిరిగి రాలేదు. నేను సరాసరి నా గదిలోకి వెళ్ళి చీకట్లో మంచంమీద పడుకున్నాను జోళ్ళయినా విప్పకుండా.

నా గదిలోకి అడుగుల చప్పుడైంది. ఎవరో లైటు వెలిగించేరు. నా మంచానికి దగ్గరగా నడిచేరు. "నామీద కోపం వచ్చిందా?"

నేను జవాబియ్యలేదు. "మీబాధ నాకు తెలుసు కాని మిమ్మల్నెలా ఓదార్చాలో నాకు తెలియదు. బహుశః మీరీవూరు రాకపోతేనే బాగుణ్ణేమో! ఒకవేళ తెలియక నేను చేసిన తప్పులేవేనా ఉంటే నన్ను క్షమించండి." ఆమె లేచి వెళ్ళిపోతోంది.

"వెళ్ళకు సీతా! నువ్వు లేకపోతే నేను బతకలేను. ఇటుచూడు. నేను ఎం.ఎస్.సి పాసవపోతున్నాను. మా వాళ్ళకి బోలెడు ఆస్తి ఉంది. నిన్ను కష్టంలేకుండా చేసుకుంటాను. నాకేం తక్కువని నువ్వు నన్ను కాదంటున్నావు?" అన్నాను బతిమాలుకుంటూ. గుమ్మం దగ్గర ఆగి వెనక్కి తిరిగింది. "ఈ ప్రపంచంలో ఏనాడైనా ఆడదాని ప్రేమని పురుషుడు కొనుక్కోగలిగేడా? మీరు చదువుకున్నవాళ్ళు! సంస్కారం గల వారు. ఆలోచించండి" ఆమె వెళ్ళిపోయింది.

మర్నాడు రాత్రి అలహాబాదు ప్లాటుఫారానికి కాస్త దూరంలో ఉన్న బోగిలో అతను, నేనూ కూర్చున్నాం. కంపార్టుమెంటులో మరెవరూ లేరు. వసంత ఋతువు వెళ్ళిపోయినా గ్రీష్మం ఇంకా ప్రవేశించలేదు. చల్లని గాలి నా శరీరాన్ని కాలుస్తోంది. దగ్గర్లో మామిడి చెట్టు మీదనుంచి కోయిల కూత ఒకటి కఠోరంగా వినిపిస్తోంది, తూర్పు దిక్కున ఆకాశం మీది చతుర్థి చంద్రుడు పచ్చకామెర్లలో రోగిలా కనుపిస్తున్నాడు.

"నేను నీకు చాలా అన్యాయం చేసేను" అన్నాడు సత్యమూర్తి ఒక్కసిట్టూర్పు విడిచి, "నీకు విషయాలన్నీ మొట్టమొదటే వివరిస్తే చెప్పి ఉంటే ఇన్ని గొడవలు రాకపోను. నేను చెప్పేది శ్రద్ధగా విను. విన్న తర్వాత నా ప్రవర్తన మీద నీ తీర్పు చెప్పు.

"ఐదు సంవత్సరాల క్రిందట నాకు ఇద్దరు పిల్లలుండేవారు నా భార్య సీత అంత అందమైనదని అననుగాని ఆమెను రోడ్డుమీద ఒకసారి చూసిన వాడు మరొకసారి వెనక్కి తిరిగి తప్పక చూసేవాడు. ఆ రోజుల్లో ఆ జుత్తు నల్లగా తుమ్మెద రెక్కల్లా ఉండేది. నమ్ముతావా? ఊళ్ళో మశూచికం వచ్చింది. మా కుటుంబం మీద పడింది. నా ఇద్దరు పిల్లల్ని ఈ చేతుల్తో పాతి పెట్టేను. నా భార్య చచ్చి బతికింది. కాని ఆమె ముఖమంతా ఖాళీ లేకుండా లోతైన గుంట్లు - రెండు కళ్ళూ పోయేయి."

నేను షాక్ తిన్నవాడిలా లేచి కూర్చున్నాను.

"మాట్లాడకు. నేను చెప్పేదంతా పూర్తిగా విను. ముందు వీడెంత సేపూ మరదల్నే నాకు చూపిస్తున్నాడు తన భార్యని పరిచయం చెయ్యడేం? అని నువ్వనుకుంటున్నావని నాకు తెలీదూ? తెలుసు. అయితే ఇది వరకే నీకు చెప్పేనుగా నా కుటుంబం అమాషాలంటే సరదా అని? ప్రవాసంలోని అంధుణ్ణి. కళ్ళు పోగొట్టుకున్న భార్య- గుండెల్లో ఉన్న భార్య. ఆమెనెలా ఓదార్చేది? ఆయాలూ, నౌకర్లూ ఆమెను సరిగ్గా చూస్తారా? కష్టం సుఖం కనుక్కోడానికి ఇరుగూ పొరుగూ ఒక్క తెలుగు కుటుంబం మైనా లేదు. మా ఆవిడకి ఈ నాటికీ తెలుగు తప్ప మరో భాషరాదు. అప్పుడు దేశంలో ఉన్న మామగారికి నా పరిస్థితి రాసుకున్నాను నా తరపు వారెవ్వరూ లేరు. ఆయన సీతని తీసుకుని వచ్చేరు. కొన్నాళ్ళక్కడ ఉండి సీతని మా దగ్గర వదిలిపెట్టి వెళ్ళిపోయాడు.

"నాటికీ నేటిదాకా నా భార్య ఆ గది బయటకి రాదు. ఆమెకు జీవితం మీదే విరక్తి పుట్టింది. సీత లేకపోతే మాకో క్షణం గడవదు. నాలుగు సంవత్సరాలు గడిచేయి. కిందటి సంవత్సరం నాకు ఒక నాడు హఠాత్తుగా ఒక పరమ సత్యం బోధపడింది. సీత మునుపటి సీత కాదని. నా పట్ల ఆమె ప్రవర్తన నాకు ఇబ్బందిగా ఉండేది. ఆ నాటి నుంచి జాగ్రత్తలో నేనుండేవాణ్ణి. సీతకి చనువివ్వడం మానేసేను. సాధ్యమైనంత వరకూ ఆమెను తప్పించుకుని తిరిగేవాణ్ణి. ఒకనాడు సూటిగా అడిగేను. "సీతా! మీ ఇంటికి ఎప్పుడు వెళతావ్?" అని. "అదేమిటిబావా అలా అడుగుతావ్? ఇదే నా ఇల్లు!" అంది తొణక్కుండా. ఈ పిచ్చి ముదరకముందే ఈమె నిక్కడనుంచి పంపించేస్తే మంచిదని నా మామగారికి ఉత్తరం రాసేను. అతనొచ్చేడు. తీసుకుని వస్తాను కాని మమ్మల్నొదిలి వెళ్ళనంది. ఆయన మళ్ళీ వెళ్ళిపోయేడు. ఇప్పుడేం చెయ్యడం? జీవితం ఒక మహాసాగరం అన్నారు. ఆ సాగరంలో ఒక పెను తుఫాను వచ్చి నన్ను చిన్నాభిన్నం చేసి తీరానికి విసిరేసింది. అక్కడనే సొమ్మసిల్లి ఇసుకలో పడి వుంటే పౌర్ణమినాటి కెరటాలు ఒక దాని మీదొకటి ముంచుకుంటూ నన్ను మళ్ళీ లోనికి లాగేయి. ఈ మారు మునగడమా, తేలడమా అని కర్తవ్యం తెలియక కొట్టుకుంటున్న నా దృష్టికి ఒక చక్కని పడవ కనిపించింది. అందులో నువ్వున్నావు. అప్పుడు నాకీ ఆలోచన తట్టింది. ఆ పడవలోకి ఎక్కి నన్నీ సముద్రంలో తోసేద్దామని, అందుకే నిన్ను అలహాబాద్ పిలిపించేను. ఏ విధంగా పోల్చినా నీతో నేను పోటీ పడలేనుకదా, నిన్ను చూసేక ఆమె తప్పక తన తెలివి తక్కువ ఆలోచనలకి స్వస్తి చెప్పి నిన్ను వరిస్తుందని గట్టిగా నమ్మేను. కాని ఇలా అవుతుందని నేను కలలోనైనా ఊహించలేదు. శరదృతువుని దాటి శిశిరంలో అడుగుపెట్టేను నేను. తొలి వసంతంలో ఉందామె. మా ఇద్దరికీ పొత్తెక్కడ? నాకు తెలుసు అక్క సౌఖ్యంకోసం తన జీవితాన్ని బలి చెయ్యడానికి సిద్ధపడింది సీత. ఈ త్యాగమయిని నేనెలా స్వీకరించగలను? నన్నిప్పుడేం చెయ్యమంటావు నేస్తం?"

ఝుంయ్‌మన్న ఇంజను కూతకి ఇద్దరం తుళ్ళి పడ్డాం. ప్లాటుఫారం మీదకి రైలు బండి ఎప్పుడొచ్చిందో మేము గమనించనేలేదు. ఇంజనుకి మా బోగిని తగిలించి రైలుబండి చివరకి తీసుకొచ్చి, అక్కడ అటాచ్ చేసేరు.

"సరే! ఇక దిగండి" అన్నాను.

"దిగుతాను. నువ్వొక్కసారి మనస్ఫూర్తిగా నిన్ను క్షమించేనూ అను" అన్నాడు బొంగురు పోయిన గొంతుకతో.

ఈ మారు ఆమె నాకు బాగా చేరువగా నడవడం ప్రారంభించింది. అప్పుడప్పుడు ఆ దొమ్మిలో మా ఇద్దరి భుజాలూ తగులుతుండేవి. అటువంటి సమయాల్లో అనుకునేవాణ్ణి "ఈ ఒక్క క్షణం నాకే చొక్కా, ఆమెకా రవికా లేకపోతే ఎంత బాగుణ్ణు!" అని. అలా తిరిగి తిరిగి బట్టల దుకాణంలో దూరాం.

"నాకో నెక్‌టై కొనిపెట్టండి" అందామె.

"మీకు నెక్‌టై ఎందుకు?" అన్నాను నవ్వుతూ.

"ఒకతనికి ప్రెజెంటు చెయ్యాలి."

"అయితే ఒక షరతు. మీకు నేనో నెక్‌టై ఎంచి పెడతాను. నాకు మీరో చీర ఎంచాలి" అన్నాను.

"ఓ! అలాగే" అంది.

నేనెంత వద్దంటున్నా వినక నెక్‌టై ధర ఆమె ఇచ్చింది. చీర ఖరీదు నే చ్చాను. రాత్రి బొమ్మ దిగంటలవుతోంది.

"ఇక ఇంటికి పోదామా?" అంది.

"పదండి" అన్నాను.

"బొమ్మి మరీ ఎక్కువగా వుంది. నా చేయి పట్టుకోండి. లేకపోతే మనం కూడా విడిపోతామేమో!" అంది సీత. "తెలుగు భాషలోని తియ్యదనం అంటే ఇది!" అనుకున్నాను నేను. ఆమె చేతిని నా చేతితో గట్టిగా పట్టుకున్నాను. ఎగ్జిబిషను ముఖద్వారం ఎప్పుడు దాటేమో కూడా నాకు స్పృహ లేదు. "ఇక నాచేయి వదలండి" అందామె నవ్వుతూ.

"ఉహు!" అన్నాను.

"ఏం?"

"వదులితే ఈ ఇంద్రజాలం మాయమవుతుంది. ఇప్పుడే అమర లోకంలోనో విహరిస్తున్న నన్ను మళ్ళీ ఈ భూలోకంలో పడేయకండి."

"ఓహో! మీరు కవిత్వంలో పడ్డారే!" అంది నవ్వుతూ, నా చేతిని సున్నితంగా విడిపించుకుంది.

"మీరు ఆ రెండో లోకంలో ఉన్నప్పుడు మీ చేతి చెమట అంతా నా చేతి కెక్కించేరు చూడండి" అంది చెయ్యి చూపిస్తూ.

"వెరీ సారీ! ఉండండి" అని నా చేతి రుమాలు తీసి ఆమె చెయ్యి తుడిచాను.

"థాంక్స్" అని కిలకిల నవ్వింది.

"అలా నవ్వకండి" అన్నాను.

"ఏం?"

"ఆ నవ్వు నా గుండెని కోస్తోంది"

"మీ గుండెని కాదు, మీ కడుపుని. మీకు ఆకలేస్తోంది. పదండి ఇంటికి పోదాం రండి" అంది ముందుకు నడుస్తూ.

ఇంట్లో సత్యమూర్తి కనిపించేడు. "ఎక్కడికి పోయేరు మీరిద్దరూ! పిలిచి పిలిచి నా గొంతుక ఆర్చుకుపోయింది. అవునూ! ఇద్దరూ చెట్టాపట్టా వేసుకు తిరుగుతుంటే మీ మధ్య ఈ ముసలాడెందుకూ?" అన్నాడు అలిగి నట్టు మొఖం పెట్టి.

"ఎందుకలా ఉడుక్కుంటావు బావా? నీ కోసం మంచి ప్రెజెంటు తెచ్చానులే!" అంది సీత.

"వెరీగుడ్! అయితే భోజనానికి లేవండి. మీ కోసం వంటంతా చేసేసి సిద్ధంగా ఉంచేం!" అన్నాడు

"ఓహో! ఏమేం వంటకాలు చేశారేమిటి!" అంది సీత.

"అన్నం, కందిపొడుం, ఆవకాయ, మజ్జిగ!" అన్నాడు చాలా సీరియస్‌గా.

భోజనాలయేక "అలా వీధిలోకి వెళ్ళి కిళ్ళీలు వేసుకుందాం పద" అన్నాడు సత్యమూర్తి నాతో. ఇల్లు దాటగానే అడిగేడు.

"ఎంతవర కొచ్చింది కథ?"

"ఏమో! ఆమె చాలా పెంకిదండీ! అటూ తేల్చదు, ఇటూ తేల్చదు" అని జరిగిందంతా చెప్పేను.

"అప్పుడే హేమ్లెట్‌లా ముఖం పెట్టకు. ఇదంతా ఉపోద్ఘాత మన్న మాట. చెయ్యీ చెయ్యీ తగిలించి కొంత కరెంటు ఎక్కించావు గదా!" అన్నాడు.

"కరెంటు కాదు, చెమట ఎక్కించేవు అంది!"

"అదే చమత్కారం అంటే లేకపోతే పదహారేళ్ళ కన్నెపడుచు, నువ్వు చెయ్యి పట్టుకోగానే నీ మీద వాలిపోతుందనుకున్నావా? ఇందులో ఎన్ని సాధక బాధకాలున్నాయి! నువ్వు ప్రెజెంటు చేసిన చీర పుచ్చుకుంది. నువ్వు చెయ్యి పట్టుకుంటే ఊరుకుంది. నేను వెంట లేకపోయినా నీతో ఒంటరిగా తిరిగింది. అవునా? ఇక రెండో కార్యక్రమం విను. రేపు రెండు సినిమా టిక్కట్లు కొంటాను. బాల్కనీలో వెనక వరసలో ఇంగ్లీషు సినిమా కనుక హీరోకీ, హీరోయిన్‌కీ మధ్య రెండు మూడు ఘాటైన సీనులు తప్పకుండా ఉంటాయి. ఏమంటావు?"

"అలాగే" అన్నాను. మర్నాడు సాయంత్రం సత్యమూర్తి నాతో "మంచి ఇంగ్లీషు సినిమా ఒకటి నడుస్తోంది. రెండు టిక్కట్లు రిజర్వు చేసేను, వెళదాం పద" అన్నాడు సీత ఎదురుగా.

"సరే పదండి" అన్నాను. ఇద్దరం బట్టలు తొడుక్కుంటుంటే టెలిఫోను మ్రోగింది. సత్యమూర్తి రిసీవర్ ఎత్తేడు.

"ఎవరూ?.... ఓహో.... మీటింగా?... ఇప్పుడా?.... నో.... నో నాకో సినిమా ప్రోగ్రాం ఉంది సార్! ఒక స్నేహితుడితో వెళుతున్నాను. చంపేసేరే! రేపటికి పోస్టుపోన్ చెయ్యకూడదూ?.... సరే అయితే" అని ఒక పెద్ద నిట్టూర్పు విడిచి రిసీవరు దించేసేడు. "విన్నావుగా? ఈ ప్రపంచంలో మరుక్షణంలో ఏమవుతుందో చెప్పలేం గదా?" అన్నాడు నా వైపు తిరిగి.

"పోనీ నిన్నొక్కణ్ణే పంపిద్దామంటే ఆ సినిమాహాలు ఇక్కడికి మూడుమైళ్ళ దూరంలో వుంది. ఇప్పుడేం చెయ్యడం? సీతా! ఇక నువ్వే శరణ్యం. నువ్వు నా జాగాలో వెళ్ళకతప్పదు" అన్నాడు సీత వైపు చూసి.

"నేనూ వెళ్ళను బాబూ!" అంది సీత.

"అదేమిటే! ఆయనేదో పాపం సరదాగా మన వూరు వస్తే ఆయనని ఇంట్లో కూచోపెడితే ఏం మర్యాదా?" అని తెర వెనక నుంచి గొంతుక వినిపించింది.

"పోనీలెండి. ఆవిడకి నాతో రావటం ఇష్టం లేకపోతే బలవంతం ఎందుకూ?" అన్నాను.

"అబ్బెబ్బె. అదేదీ కాదండీ. ఊరికే అన్నాను. వస్తానుండండి" అని గదిలోకి వెళ్ళింది సీత. సత్యమూర్తి వెళ్ళిపోయేడు. మరో పదిహేను నిమిషాలకి సీత నా కెదురుగా నిల్చుంది. నేను క్రితం రాత్రి కొని ఇచ్చిన చీర కట్టుకుంది. ఆమె వైపు విడావించి చూసి "నే నిప్పుడే లోకంలో వున్నాను?" అన్నాడు కళ్ళు మూసుకొని. ఆమె చెక్కిళ్ళు ఎరుపెక్కాయి.

"పదండి ఆలస్యం అవుతోంది" అంది నేల వైపు చూస్తూ.

"మీకు దిష్టి తగులుతోంది" అన్నాను. (మిగతా ॥వచ్చేసారి

# హైదరాబాదు లేఖ – జూన్ 1993

టిక్కెట్టు పెట్టుకుని తెలుగు నాటకం హైదరాబాదులో చూడటం కష్టం. ఆ అలవాటును తప్పించేందుకై, హైదరాబాదులో ఇటీవల ఒక క్రొత్త ప్రయోగం చేశారు. ప్రతిదినం ఒక తెలుగు నాటకం ప్రదర్శించడం నియమంగా పెట్టుకొని 'రసరంజని' పేర గత రెండునెలలుగా నాటకాలు ఆడుతూనేవున్నారు. జె.వి. సోమయాజులుగారి కన్యాశుల్కంతో ఈ ఉద్యమం ప్రారంభమైంది.

కొవ్వూరు, కైకలూరు నియోజకవర్గాలలో రెండు ఉప ఎన్నికలు జరిగాయి. కేంద్రప్రభుత్వం బడ్జెటు సమావేశాలలో విజయం సాధించింది. రాష్ట్రమంత్రి చంద్రశేఖర్ కన్నుమూశారు. కంచిలో శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి శత సంవత్సరోత్సవం జరిగింది. ప్రధానమంత్రి పాల్గొన్నారు. సినీరచయిత దాసం గోపాలకృష్ణ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మాజీ సంపాదకులు ఎస్. మాల్గాంకర్ అస్తమించారు. శంకరాభరణం శంకరశాస్త్రిగారు చిన్న కారుప్రమాదానికై లోనై ప్రథమచికిత్సలో బయటపడడం అదృష్టం.

బొంబాయి ప్రేలుడుల సందర్భంగా కొన్ని కొత్త కొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయి. స్మగ్లింగ్ వ్యాపారస్థులు, విదేశీగూఢచారి ముఠాలు బొంబాయి సినీరంగంలో కోట్లకుకోట్లు పెట్టుబడిపెడుతున్నారు. ఇదంతా నల్లధనమే. అందువల్లనే సినిమాలు ఫెయిల్ అయినా మళ్లీ కోట్లతో సినిమాలు తీస్తున్నారు. ఈ విషయాలు అధికారికంగా అందరికీ తెలిశాయి.

జి.వి.అయ్యర్ దర్శకత్వం వహించిన భగవద్గీత సంస్కృతచిత్రానికి నేషనల్ అవార్డు స్వర్ణకమలం లభించింది. లోగడ ఆయన ఆదిశంకరాచార్య, రామానుజాచార్య, మాధ్వాచార్య చిత్రాలు కూడా నిర్మించి ఇలాగే అవార్డులు అందుకున్నారు. తెలుగులో ఇటీవల రోజూ రెండుసినిమాలు విడుదల అవుతున్నాయి. ఏవీ రెండువారాలకు మించి ఆడటంలేదు. చాలా థియేటర్లను కూల్చివేసి కమర్షియల్ కాంప్లెక్సులు కడుతున్నారు. నిర్మాతలు చాలామంది టి.వి. సీరియల్స్ సేఫ్‌గా ఉన్నాయని వాటి నిర్మాణంలో మునిగిపోయారు.

ఎండలు మండిపోతున్నాయి. ఈసారు రాష్ట్రమంతా అనావృష్టి తాండవిస్తువిస్తూంది. తాగేందుకు నీరు దొరకటంలేదు. కొత్తగూడెంలో 50 సెల్షియస్ డిగ్రీలవరకు తాపమానం పెరిగింది. మామిడిపళ్ళు కిలో 15రూపాయలు. కాపు తక్కువ కావటంతో సామాన్యులు కొనలేకపోతున్నారు. భారతీయవిద్యాభవన్ హాలులో మే 3వతేదీ శోభానాయుడు, నాల్గవతేదీ కళాకృష్ణ నృత్యప్రదర్శనలు ఇచ్చారు. శోభానాయుడు నృత్యంలో మునుపటి గ్రేస్ కనిపించలేదనిపించింది. 5వతేదీ రాజరాజేశ్వరి కళామండపంలో శ్రీమతి మాడపాటి సరళారాణి అన్నమాచార్యసంకీర్తనలు విన్పించింది. ఆరవతేదీ వరంగల్‌లో యం. భవాని వ్రాసిన సిద్ధాంత గ్రంథం ఆవిష్కరణసభ జరిగింది. ముఖ్య అతిథిగా తెలుగువిశ్వవిద్యాలయం వైస్‌ఛాన్స్‌లర్ శ్రీ పేర్వారం జగన్నాథంగారు విచ్చేశారు. నేను సభకు అధ్యక్షత వహించాను.

విజయవాడలో జరిగిన అంతర్జాతీయ కబడీ పోటీలలో భారత్ ఘనవిజయం సాధించింది. తిరుపతిలో విజయనగర ఫెస్టివల్ అనేపేర నృత్య సాంస్కృతిక కార్యకలాపాలు పెద్ద ఎత్తున జరిపారు. మే, జూన్ నెలలలో కనీసం వందమంది పెండ్లికొడుకులు అమెరికానుండి ఆంధ్రప్రదేశ్ వచ్చారు. రావడం, వారంరోజుల్లో పెండ్లిచేసుకోవడం, మళ్లీ అమెరికా పోవడం – ఇలా జరుగుతున్నాయి. అధికారభాషాసంఘం అధ్యక్షులుగా నియుక్తులైన అనతికాలంలో శ్రీ అబ్బూరి వరదరాజేశ్వరరావు కన్నుమూయడం బాధాకరం. వైశాఖ పూర్ణిమనాడు హుస్సేన్‌సాగర్‌లో అతి పెద్ద బుద్ధుని విగ్రహాన్ని ఆవిష్కరించారు. వై. మల్లయ్య రచించిన 'శ్రీ రమణకథాసుధ' హైదరాబాదులో ఆవిష్కరింపబడింది. శబ్దంకన్నా నిశ్శబ్దం గొప్పదని చెప్పినవాడు రమణుడు.'నిన్ను నీవు తెలుసుకో – నిఖిల విశ్వం నీకు అర్థమవుతుంది' అన్నాడు రమణమహర్షి.

అస్సాముకు చెందిన భూపేన్‌హజారికా ఈ సంవత్సరం దాదాసాహెబ్ ఫాల్కే అవార్డునందుకున్నారు. మాడుగుల నాగఫణిశర్మగారి అవధానం విజయవంతంగా జరిగింది. గజ్జెలమల్లారెడ్డి అధికారభాషాసంఘం అధ్యక్షునిగా నియమింపబడ్డారు. హైదరాబాదులో వెనుకటి చల్లదనంలేదు. ఇదొక పెద్ద 'కాంక్రీట్ జంగిల్'. నగరం నలుదిక్కులా విస్తరిస్తున్నది. కృష్ణానదీజలాలు నగరానికి మళ్ళించి నీటికొరత తీరుస్తామని నాయకులు నోరురిస్తున్నారు. ప్రస్తుతానికి మాత్రం దినం విడిచి దినం నీటి సప్లై. ఉంటాను. మళ్ళీ కలుద్దాం.

– మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్ – మే 23, 1993.

2-2-647/132B, Central Excise Colony, Hyderabad - 500 013, A.P. INDIA, Phone: 614668.

This page is donated by the Law Office of
**Elizabeth Anne Lamb**
277 Broadway, Suite 1308, Corner of Chambers St. & Broadway
New York, NY
**Tel: (212) 385-0222, Fax: (212) 766-0077**

శిశిరంలో వసంతం – ముగింపు

"ఇందులో మిమ్మల్ని క్షమించేందుకేముంది! ఎన్ని యుగాలైనా పురుషుడు స్త్రీని ఏనాటికీ అర్థం చేసుకోలేడు అది భగవంతుడు మనకిచ్చిన శాపం. వాళ్ళలోంచి జన్మించి వాళ్ళకి విలువ కడతాం అనుకోవడం మన తెలివి తక్కువ. అంతే."

గార్డు ఈల ఊదేడు. ఆకుపచ్చ లాంతరు ఎవరో చూపిస్తున్నారు. సత్యమూర్తి దిగిపోయేడు। ఇంజను ఆయాసపడుతూ రైలు బండిని ముందుకు లాగడం ప్రారంభించింది.

"అన్నట్లు మర్చిపోయేను.సీత నీకు దీన్నిమ్మంది" అని కిటికీలోంచి ఒక పొడుగాటి అట్టపెట్టె నాకు అందిచేడు, బండి ప్లాటుఫారం వదుల్తుంటే ఆ పెట్టె విప్పేను. లోపల ఎగ్జిబిషన్‌లో ఆమె కొన్న నెక్ టై ఉంది. నెక్ టైకి తగిలించిన ఒక కాగితం మీద "ప్రేమతో మీ సీత" అని ముత్యాల్లాంటి అక్షరాలతో రాసి ఉంది.

☆

# When you journey home, discover the India you've never seen.

India beckons you home with the promise of reunions and remembered places. It is a chance to visit the scenes of stories passed down through the generations. And trace the steps of your forefathers through the ancient monuments and temples of your heritage.

India takes you on an adventure through history and tradition, culture and custom. A journey that reaches from the heights of the Himalayas to the beaches of Goa. From modern Bombay to the sands of Rajasthan. A journey from past to present that enriches your future.




**india**

**Experience the adventure**

☐ **Yes! Please send me information on the India I've never seen before.**

Name

Address

City State Zip

Mail to: Government of India Tourist Office
30 Rockefeller Plaza, 15 North Mezzanine
Dept. MH, New York, NY 10112

Or call: New York 212-586-4901
Los Angeles 213-380-8855

## TELUGU JYOTHI'S TWENTY QUESTIONS OF THE MONTH

In this forum, Telugu Jyothi asks twenty interesting questions on a topic and then provides the answers elswhere in the issue. This month, the focus is on birds of sea, shore and stream.

1. How fast can a penguin swim under water?
2. What is the largest species of penguin and how tall is it?
3. Do penguins need to return to land to eat?
4. Which of the following is not a penguin species? Royal, Majestic, Emperor or King
5. Is the great auk extinct?
6. Do parakeet auks live in the north or south?
7. Which of the following is not a species of boobies? blue-footed, green-footed, or red-footed
8. The male frigate bird has a big inflatable pouch on its chest, what color is it?
9. The expression "crazy as a loon", comes form a bird called a the loon, but why?
10. How fast can a loon fly?
11. What bird has a wingspan of nearly 12 feet?
12. Do ospreys catch fish with their talons or beaks?
13. How large is an osprey's nest?
14. Where do kingfishers like to nest?
15. Kingfishers are solitary birds except for what occasion?
16. Skimmers have a protruding bill, is it the upper or lower?
17. How long are mallard duck grounded during nesting time when they lose their flight feathers?
18. What kind of feathers do ducks use to line their nests?
19. What color is a Peking duck (not the dish)?
20. What flight formation do Canadian geese use?

(ANSWERS P. 35)

TRAVELLERS CHOICE

CUSTOMER COMMITMENT 1993 BETTER BUSINESS BUREAU NEW YORK CITY

1170 Broadway, Suite 1202
New York, NY 10001
Phone: (212) 532-4006
Fax: (212) 532-4120

LOW DISCOUNTED FARES ON
ALL AIRLINES - ALL YEAR AROUND
(DOMESTIC AND INTERNATIONAL)

SPECIAL CORPORATE RATES
FOR BUSINESS TRAVELLERS

DISCOUNTED GROUP RATES
AND
TOUR PACKAGES

ASSOCIATED OFFICES AT
MADRAS, HYDERABAD, BANGALORE, & TRICHY

ఆరేళ్ళయినా నిండని కన్నకూతుర్ని మొగుడికొదిలేసి ఆమె ఎవడితోనో లేచిపోయింది. పోతేపోయింది, కానీ పోయేముందు ఆ బిడ్డ గొంతుపిసికి చంపేస్తే బాగుండేది. కన్నకూతుర్ని చంపకుండా ఆమెనొక అనాథను చేసి స్వార్థంకోసం లేచిపోవడం హత్యకంటే తక్కువ నేరమేమీకాదు.

# లోకంలో ఒక లేడిపిల్ల

— జాస్తి రామకృష్ణ చౌదరి



కష్టాన్ని భరించలేకనే ఆమె లేచిపోయింది. ఆమె భర్త తాగుబోతు, తాగొచ్చి కొట్టేవాడు. అయినా భరించింది. అతనెప్పుడూ తనకుగానీ, తన బిడ్డకుగానీ కడుపునిండా కూడు పెట్టలేదు. అయినా ఆకలిని, దుఃఖాన్ని భరించింది. తాను కష్టపడి నాలుగు రాళ్ళు తెచ్చి కూతురికి గంజిపోస్తూంటే తనను చావబాది మిగిలిన రెండురాళ్ళని పట్టుకుపోయేవాడు. అప్పుడు కూడా భరించింది. డబ్బులు లేక త్రాగడానికి సారా దొరక్క ఉన్మాదిగా, పశువుగా మారిన భర్త తన ప్రక్కలో పరాయి మగాడ్ని పడుకోబెట్టడానికి సిద్ధమయినపుడు మాత్రం భరించలేకపోయింది. ఆ క్షణాన తన భర్తని ఓ పురుగుని చూసినట్టు చూసింది. శీలం పోయాక భర్తతో కాపురం చేయలేక ఆ పరాయి మగాడితోనే లేచిపోయింది.

లేపుకుపోయినవాడికి తనతో సుఖం ముఖ్యం. ఆమెకేమో తాను లేచిపోయాక కట్టుకున్న మొగుడికి కలిగే దుఃఖం ముఖ్యం. ఎప్పుడూ మొగుడు తనను పక్కలోకి పనికొచ్చే మాంసపు ముద్దలా చూశాడుగానీ తనని, తన బిడ్డనీ ఏనాడైనా పట్టించుకున్నాడా? అందుకే ఆమెలో ఆ కసి. ఆ కసిలో ఒక ఆనందం. మళ్ళీ ఆ ఆనందంలో ఒక దుఃఖం. ఆమె బాధంతా కన్నబిడ్డగురించే. బిడ్డను తీసుకుపోదామంటే లేపుకుపోయినవాడు 'కూడా' రానివ్వడు. పోనీ మొగుడ్ని వదిలేసి కష్టం చేసుకుంటూ బిడ్డను పోషించుకుందామంటే కట్టుకున్న మొగుడు పోనివ్వడు. అందుకే ఆమె తన హృదయాన్ని చిత్రవధ చేసుకొని మనసులోని ఆవేదనని కన్నీళ్ళ ద్వారా బయటకి విడిచి పెట్టేసి మమతని, మాతృత్వాన్ని మర్చిపోయింది. రోజులు గడుస్తుంటే ఇక్కడ బిడ్డ గీత కడుపులోంచి ఆకలి వాసన. అక్కడేమో లేపుకుపోయిన వాడి పక్కలో మనసు కాలిపోతున్న వాసన.

కాలం దొర్లుతోంది. గీత ఒక భరించలేని క్షుద్బాధకి ప్రతిరూపంగా అడుక్కుంటోంది. కుక్కలు కూడా తమ పిల్లల్ని అంత నిర్దాక్షిణ్యంగా వదిలి పెట్టవేమో! పట్టాభిని భార్య వదిలేసినా వ్యసనం వదల్లేదు. వ్యసనం మనిషిని పీల్చిపిప్పిచేసిగానీ వదలదు. త్రాగడానికి ఇంట్లో సరుకులమ్మేసి, త్రాగడానికి వంట్లో రక్తం అమ్ముకొని, త్రాగడానికి మూత్రపిండాల్ని కూడా అమ్ముకోవడానికి సిద్ధపడితే మూత్రపిండమొకటి చెడిపోయిందని డాక్టర్లు చెబితే ఆ దుఃఖాన్ని మర్చిపోవడానికి మళ్ళీ త్రాగడానికి–ఇంకా అమ్ముకోవడానికి ఏం దొరుకుతుందా అని ఆలోచిస్తూనే వున్నాడు పట్టాభి. ఎంత భోజనప్రియుడైనా బ్రేవ్‌మని త్రేన్పు వచ్చేవరకే తింటాడు. పొట్టపగిలి చచ్చేవరకూ తినడు. కానీ త్రాగుబోతులకి పీకలదాకా త్రాగినా కూడా ఇంకా ఖాళీగానే వుంటుంది పొట్ట. అదేం విచిత్రమో! మత్తు వాడికొక వెర్రి ఆనందం. మనిషి బ్రతుకుతూ చావడానికైనా ఇష్టపడతాడు కానీ చచ్చిపోయి దుఃఖాన్ని దూరం చేసుకోవడానికి ఇష్టపడడు. ఎందుకంటే వ్యసనం దూరంచేసుకోలేని ఒక దుఃఖం. పట్టాభి రోజురోజుకీ చావుకు దగ్గరవుతున్నాడు. కడుపునిండా సారా నిండితే తిండి అవసరముండదు. పుర్రెలోకి కూడా సారా పోతున్నపుడు మెదడుకి గుర్తు అనే విషయం గుర్తుండదు. వాడికి గీత ఆకలి విషయం గుర్తులేకపోయినా గీత తన కూతురన్న స్వార్థం మాత్రం గుర్తుంది. వ్యసనానికి బానిసై అమ్ముకోవడానికి ఏ వస్తువులు దొరుకుతాయా అని ఆలోచించేవాడికి గీతలాంటి వస్తువులు గుర్తే వుంటాయి. ఇప్పటివరకూ త్రాగిందానికి కొండల్రావుకి పడ్డ బాకీని కక్కించడానికి కొండల్రావు కూడా మందు కొట్టేసి పట్టాభిని పట్టుకుని కొట్టబోయినప్పుడు గీత కొండల్రావుకి అమ్ముడైపోయింది.

కొండల్రావు పట్టాభి నుంచి ఒక జీవితాన్ని కొనుక్కున్నాడు. ఆ జీవితం అతనింట్లో జీవితాంతం పనిచేయాల్సిన ఒక విషాదం. అంతే! ఇప్పుడు గీతకి ఎవరూ లేరు. మిగిలిందంతా ఆకలి, కన్నీళ్ళు, మౌనం, మరణం.

కొండల్రావు వ్యక్తిగతంగా మంచివాడే. అయితే అవసరాన్నిబట్టి అతకాదో తెలియదుకానీ అవసరాన్నిబట్టి ఆమెలో మంచితనం చోటుచేసుకొంటుంది. కేవలం వెట్టిచాకిరి చేయడానికి ఆ ఇంట్లో పనిపిల్లగా అడుగుపెట్టిన గీత, పనిపిల్లకు ఎక్కువా సవతిబిడ్డకు తక్కువా అన్న స్థితికి ఎదిగింది. గీతకు కడుపునిండుతోంది కానీ మనసు మాత్రమే ఎండిపోతోంది. ఇప్పుడామెకు పదిహేడేళ్ళు వచ్చాయి. మనిషి మూగదయినా గీత మనసు మాత్రం మూగది కాదు. తనని వదిలేసి స్వార్థం అన్న రైలెక్కేసిన అమ్మ గురించి ఇప్పటికీ ఆలోచిస్తూనే వుంటుంది గీత. అనాథలైన గీతలాంటి వాళ్ళకి అమ్మ అనే స్మృతి ఒక అద్భుతమైన అనుభూతి.

కొండల్రావుకి ఇద్దరు కొడుకులు, ఒక కూతురు. కూతురు రాధ పెళ్ళయిపోయి అత్తవారింటికి వెళ్ళిపోయింది. చిన్నకొడుకు శ్యామ్ డిగ్రీ చదువుతున్నాడు. పెద్ద కొడుకు మురళి మానసికంగా ఇంకా ఎదగలేదు. అతని వయసు

'తెలుగు కళాసమితి' న్యూజెర్సీ, రాజాలక్ష్మి ఫౌండేషన్ వారి కథల పోటీలో బహుమతి పొందిన కథ

పాతిక సంవత్సరాలు... కానీ చూడటానికి ముప్పై సంవత్సరాలున్నట్టు కనిపిస్తాడు. అంతా చిన్నపిల్లాడి ప్రవర్తన. ఇప్పుడు కూడా అమ్మని ఎత్తుకోమని పేచీ పెడతాడు. అటువంటి మురళికి ఎలాగైనా పెళ్ళి చేయాలని సావిత్రి సంకల్పం. రాబోయే కోడలి జీవితం పాడైనా పరవాలేదుగానీ తన కొడుకు భవిష్యత్తుకి భద్రత కావాలి. అందుకే ఆమె ఓ మంచి పథకాన్ని ఆలోచించింది. గీతకి మురళికి పెళ్ళి చేయాలని నిర్ణయించుకుంది. ఆ విషయం ఆమె భర్తకు చెప్పినపుడు అది అతనికి ఇష్టమో కాదో తెలియదు కానీ సరేనన్నాడు.

ఒక మూగదానికి, ఒక పిచ్చివాడికి జరిగే వివాహం ఒక మానసిక సంక్షోభం అవుతుంది తప్ప వాళ్ళ జీవితాల్లో ఎటువంటి ఆనందమూ వుండదు. మురళితో తనకి పెళ్ళి అన్న ప్రస్తావన సావిత్రి తీసుకొచ్చినపుడు ప్రతిస్పందించిన గీత వెంటనే తన అయిష్టతని వెల్లడి చేయలేకపోయింది.

**కాని చావే తన సమస్యకి పరిష్కారమని నిర్ణయించుకుంది.**

మృత్యువు నుండి గీతను రక్షించిన కొండల్రావు చిన్నకొడుకు శ్యామ్ కౌగిట్లో ఒదిగి వున్న గీత నుదుటి రాత మరోలా మారడానికి అక్కడో అధ్యాయం ప్రారంభమైంది.

**ఊరుమారారు, ఉనికి మారింది. శ్యామ్ గీతని కోరుకుంటున్నాడు, ఆ కోరికకి 'ప్రేమ' అనే పేరు పెట్టాడు.**

శ్యామ్ సహవాసంలో వింత అనుభూతినీ, ఆనందాన్నీ చవిచూస్తూ అతన్ని విడిచిపెట్టలేని స్థితికొచ్చేసింది గీత. డబ్బు అనే లోటు తప్ప జీవితాన్ని పరిపూర్ణంగా అనుభవిస్తున్నామన్న శారీరక తృప్తితో కాలం వెళ్ళబుచ్చుతున్నారు వాళ్ళు. శ్యామ్ ప్రస్తుతం కోర్స్ాల తాలూకు వేడిలో వున్నాడు కాబట్టి ఏదోరకంగా డబ్బు తెచ్చి గీతను పోషిస్తున్నాడు. గీతను తాను పెళ్ళి చేసుకున్నాడన్న విషయం తండ్రికి తెలుసన్న విషయం శ్యామ్‌కి తెలియదు. ఇది కొండల్రావు స్వయంగా చూసి తెలుసుకున్న నిజం. అయితే ఆ విషయం సావిత్రికి తెలిస్తే గుట్టు రట్టవుతుందని ఆమెకు చెప్పకుండా జాగ్రత్తపడ్డాడు. సావిత్రి మాత్రం తక్కువతిందా? ఆ విషయం తనకీ తెలుసు. ఇది సావిత్రి తన కొడుకు శ్యామ్ కళ్ళలోకి చూసి పసిగట్టిన రహస్యం. ఆమె కూడా భర్తలాగే ఆ విషయం తనకి తెలియనట్టుగానే నటించింది. ఈ నిజం ఊరి జనాలకెవ్వరికీ తెలియదు. ఊరికి తెలియకూడదనేదే ఆ దంపతుల కోరిక.

మరోవైపు శ్యామ్ మెదడులోని స్వార్థానికి సంబంధించిన కంపార్ట్‌మెంట్‌లో నీచమైన ఆలోచన మొలకెత్తింది. మూగదానితో జీవితంలో థ్రిల్ లేదన్న క్షుద్రమైన అసంతృప్తి ఒకవైపూ, డబ్బుకు సంబంధించిన ఫ్రస్ట్రేషన్ మరోవైపు శ్యామ్‌ని పెడదారిపట్టించడంతో అతనిలోని అంతరాత్మ గీతకు దూరంగా మరెక్కడో మరెవరికోసమో ..వారీ చేయసాగింది. ప్రేమ అనే ప్రేరణని అతని మెదడు ఒక వ్యర్థమైన భావనగా గుర్తించి నిషేధించింది.

**ఎవరో తలుపుకొడుతున్న శబ్దం వినిపించి శ్యామ్ వచ్చాడేమో అన్న ఆతృతతో గడియతీసింది గీత. ఎదురుగా కొండల్రావు**

* * *

ఇప్పుడామె ఏకాకి, ఒక విధివంచిత, పులులుండే లోకంలో ఒక లేడిపిల్ల

ఒక హృదయం గీత పరిస్థితికి జాలిపడి ఓదార్చడానికి ఆమె గదిలోకి ప్రవేశించింది. ఆ హృదయం గీతని తన హృదయంలోకి తీసుకొని తన ఇంట్లోకి తీసుకెళ్ళింది. ఆ హృదయం తన హృదయంతో గీత హృదయాన్ని స్తంభింపజేసి గీతని రిలాక్స్ అయ్యేలా అందమైన ఆనందంయొక్క అనుభూతిని గురించి వివరించింది. ఆ హృదయం గీతకు పాఠం చెప్పడం ప్రారంభించింది. "తిండి లేకపోతే మనిషి చచ్చిపోతాడు. కానీ డబ్బు లేకపోతే చావలేకా బ్రతకలేకా నికృష్టమైన జీవితాన్ని అనుభవిస్తాడు. అతను నిన్ను వదిలేశాడు. అతను నీ సొంతమే కావచ్చు. కానీ అతన్ని తిరిగి నువ్వు పొందలేవు. ఎందుకంటే నువ్వు వాళ్ళతో పోరాడలేవు. ఇక నీకు మిగిలింది భవిష్యత్తు. దాంట్లోంచి బయటపడాలంటే డబ్బు అవసరం. నువ్వు కాపాడుకోవాలనుకుంటున్న శీలం నీకు కూడు పెట్టదు. నువ్వు నీ శీలాన్ని పువ్వులా భద్రంగా దాచుకున్నా అది నీకు ముందు ముందు ఏ సాయమూ చెయ్యదు. సుఖం కంటే శీలం ముఖ్యం కావచ్చు, కానీ శీలం కంటె ఆకలి ముఖ్యం. ఇప్పుడు నీకు వయసుంది, అందముంది, ఎదర జీవితముంది, ఎదురుగుండా అవకాశం వుంది. అందుకే ఆ అవకాశాన్ని వినియోగించుకుని ఇప్పుడే నీకంటూ ఒక ఆస్తిని ఏర్పాటుచేసుకో."

ఒక హృదయం ఇంకో హృదయంలోకి విషాన్ని ఒంపింది. గీతలో అంతర్మథనం మొదలైంది. గంట సేపు మథనం సాగాకా తనపై తనే జాలిపడుతూ నయవంచకుడైన శ్యామ్ కంటే మతిస్థిమితం లేని ఆ మురళియే నయం అనుకుని శ్యామ్‌ని సినికల్‌గా తన హృదయంలోనే తిట్టుకుంటూ ఇప్పుడే స్నానంచేసి వస్తానంటూ హృదయం గదిలోంచి బయటకు వచ్చింది గీత. గీతవెనక హృదయం హాయిగా నవ్వుకొంది. హృదయం కాదు, గీత ఇంటి యజమానురాలు ప్రభావతి! గీతను తన కొడుకు జీవితంలో నుంచి శాశ్వతంగా దూరం చెయ్యాలన్న కుటిలనీతితో ప్రభావతిని పాచికను చేసి గీతమీద ప్రయోగించాడు కొండల్రావు.

గీత జీవచ్ఛవమై శవాలు శృంగారం జరిపే ఇంట్లోకి ప్రవేశిస్తుందని కొండలరావు ఊహించాడు. తన జాకిట్లో డబ్బు దాచుకోవచ్చని ప్రభావతి ఆశపడింది. కాని లేడిపిల్ల ఎదురు తిరిగింది... వారి చేతికి చిక్కినట్టే చిక్కిన ఆ లేడి జారిపోయింది.

కట్టుకున్న వాణ్ణి, కన్నకూతుర్ని కాదని ఎవడితోనో తల్లి లేచిపోయినా,

తాగుడుకి కన్న కూతుర్నే తండ్రి అమ్మేసినా

కట్టుకున్న వాడు తనని దగా చేసినా

ఆ లేడిపిల్ల తాను దగాపడ్డానని జావగారి పోలేదు; మరో మారు ఆత్మహత్యా ప్రయత్నం చేయలేదు; తనకి నోరులేదని – న్యాయదేవతకు కళ్ళులేవని లోకం భ్రమపడుతోందని రుజువు చేసింది!

పెళ్ళి పందిట్లో ఖాకీలు, నల్లకోట్లు, ఎందరో మహిళలు!

ఈ న్యాయం నోరు మూసెయ్యడం ఎవరి తరమూ కాదు.

లేడీస్ తలొంచితే లేడిపిల్లలవుతారు; తమ హక్కుల కోసం ఎదురు తిరిగితే....

●●●●●●

## జీవన ఝరి

ఒకరి రాక జీవితాన
మరుమల్లెల వాన
చిరుజల్లుగ మనసుమీద
వర్షించే తేనెసోన –
ఆ అనుభూతి
సుగంధమై కడదాకా
ఆనందం చిలకరించి
వెన్నెలలా పలకరించి
సుఖతీరాలకు కొని వెళ్తుంది.

అమృతవర్షిణియై
స్నేహధారతో
హృదయ సేచనం చేస్తుంది.

మరికొందరి ఆగమనం

జీవితాన పెనుతుఫాను
రగిలిస్తుంది.

జడివానగ కురిసి కురిసి
మనసును శిథిలం చేస్తుంది.

విషాదాగ్ని కుమ్మరించి
కాళరాత్రి మిగిల్చి
బతుకును విధ్వంసం చేస్తుంది.

పాలవంటి జీవితాన
గరళబిందువొలికించి
మల్లెవంటి బతుకును
మట్టిపాలు చేస్తుంది.

అగుపించక సృష్టిని నడిపే
ఓ విధాతా!

జీవితాలు కూలదోసి
నరకం సృష్టించే
మానవ దనుజులను
మల్లెపూల దరి రానీయకు.

నిజాయితీని కాపాడే
నీ బాధ్యత కోలుపోకు.

మంచి మనసులకు నీ దరి
ఓదార్పును కలిగించి
ఈ కలియుగాన సత్యాన్ని
ఉద్ధరించి రక్షించు.

–తెన్నేటి సుధ
*Hyderabad, AP*

* విదేశాల నుంచి వచ్చాడు శంకర్.

'అక్కడ చలి విపరీతంగా వుంటుందిట కదా' అడిగాడో స్నేహితుడు.

'అంత ఎక్కువేం కాదులే. కాకపోతే బ్రష్ నోట్లో పెట్టుకుంటే చాలు. మనం చెయ్యి కదపక్కర్లేదు. పళ్లే ఆ పని చూసుకుంటై' అన్నాడు శంకర్.

– గొల్లపూడి శైలజ

Independent Travel Services

Prabha Maruvada

1111 Independence Court
West Lawn, PA 19609
(215) 670-2668
Fax No: (215) 670-9115

**BURGdORff**
REALTORS

**TRIVENI GURIKAR, CRS, GRI**
SALES ASSOCIATE
NJAR MILLION DOLLAR SALES CLUB 1990
EVENINGS: (201) 335-0118

176 ROUTE 46 ■ DENVILLE, NJ 07834
(201) 625-9300 Fax: (201) 625-8255

**Rajeshwer Rao**
**Kokkirala D.D.S.,**

Cosmetic & General Dentistry

1418 Wythe Place
Bronx, NY 10452

(Near Grand Conc. & 171th Street)

**Tel:** **(212) 681-8901**
**Tel: Eve:** **(914) 268-4920**

రచనకు మీ చందా
పంపించారా?




వివరాలకు:
మురళి చందూరి
3950 N. Padua Ave.
Claremont, CA 91711
(909) 625-5810

విడిప్రతి: 5 డాలర్లు సం॥ చందా: 50 డాలర్లు

More people count on
Metropolitan in more ways,

Life* - Health*- Disability* - IRA's
Home - Auto - Umbrella - Annuities
Retirement & Tax deferred Investments
Mortgage protection - Education
Survivorship (Estate tax saver)
*** Group plans also available**

For professional and dependable services
call today

Chetan Wattamwar
Off: (516) 775-8444 ext 33
(718) 347-0110 ext 33
Beeper: (718) 670-9273

GET MET. IT PAYS.

Metropolitan Life Insurance Co. New York, NY
Metropolitan property & Casuality Co., Warwick, RI.

## *Second Parliament of Religions*

A century ago, on September 11, 1893, the first Parliament of religions met in Chicago. As a sequel, the second Parliament of Religions is scheduled to meet again, a centruy later, between August 28th and September 4th. Many world renowned religious leaders are expected to attend this conference in Chicago. In spite of all the advancements in Science, Technology and Education, there is still human misery, suffering and despair. It was Buddha's dream 2,500 years ago and Jesus's dream 500 years later to see that it be eliminated. This is why the upcoming event is so important and relevant to people around the world as we move into the 20th century. **For further info: Dr. Ratnam Chitturi, 2 Marissa Ct., Burr Ridge, IL 60521, (708) 323-1966 ( Evening), (312) 407-5190 (Day).**

## *International Vedic Meet*

International Foundation for Vedic Eduation, U.S.A., and Sri Sarvaraya Veda Pathasala, in collaboration with the Dept. of Sanskrit and Indian Studies, Harvard University, Cambridge, MA, and the Center for Particle Physics, Univeristy of Texas, Austin, TX will be holding an International Conference on Vedas (Atharva Veda) on July 14,15 and 16, 1993, in the Dag Hamarskjold Auditorium, United Nations, New York. Distinguished scientists, mathematicians, applied scientists and researchers from all over the world, and scholars in Atharva Veda, Mantra and Tantra Sastras and Dhanurvidya from India and Nepal are participating in the proceedings. **Please contact Mr. Sastry Kambhampati at (908) 396-8332 or (908) 396-39 41 for further information.**

## *World Shirdi Sai Meet*

World Shirdi Sai Meet at Nassau Coliseum, in July 1993. Padukas that adorned the divine feet of Shirdi Sai Baba will be present for devotee's darshan. A group from India will be touring United States to perform Shirdi Sai Bhajana in temples and residences. **For further information, please contact Ramakrishna (516) 627-6649**

## వృద్ధులకు ఆహ్వానం

బాధ్యతలు తీరి, విశ్రాంతి తీసుకోదలచిన వృద్ధులకు, వృద్ధదంపతులకు అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని వసతులు, హంగులతో, సకల వైద్యసదుపాయాలతో ఏర్పాటుచేసిన పునర్నవం లో ప్రవేశానికి ఆహ్వానిస్తున్నాం.

| వసతులు | డిపాజిట్టు | నెలసరి |
|---|---|---|
| Dormitory | డా. 500 | డా. 50 |
| Semi-Private | డా. 750 | డా. 75 |
| Single Room | డా.1000 | డా.100 |

వివరములకు:

పునర్నవం, పిన్నమనేని పాలీ క్లినిక్, సిద్ధార్థనగర్, విజయవాడ 520010, AP, India, Phone: 474150, 470100.

### MUSINGS OF A GOOD FATHER ON A BAD DAY

There's nothing sadder than the childless couple. It breaks your heart to see them stretched out, relaxing around swimming pools in Florida and California, suntanned and miserable on the decks of boats, trotting off to enjoy Europe like lonesome fools–with money to spend, time to enjoy themselves and nothing to worry about.

Childless couples become so selfish and wrapped up in their own concerns, you feel sorry for them. They don't fight over the kids' discipline. They miss all the fun of "doing without" for the child's sake. It's a pathetic sight.

Everyone should have children. No one should be allowed to escape the wonderful experiences attached to each stage in the development of the young. The happy memories of those early years–saturated mattresses, waiting for sitters who don't show, midnight asthma attacks, rushing to the emergency room of the hospital to get the kid's head stitched up.

Then comes the payoff–when the child grows from a little acorn into a real nut. What can equal the warm smile of a small lad with the sun glittering on $1,500 worth of braces–ruined by peanut brittle–or the frolicking, carefree voices of 20 hysterical savages running amok at a birthday party?

How sad not to have children to brighten your cocktail parties–massaging potato chips into the rug and wrestling with guests for the olives in their martinis.

How empty is the home without challenging problems that make for a well-rounded life–and an early breakdown: the end-of-day report from Mother, related like strategically placed blows to the temple; the tender, thoughtful discussions when the report card reveals that your senior son is a moron.

Children are worth every moment of anxiety, every sacrifice. You know it the first time you take your son hunting. He didn't mean to shoot you in the leg. Remember how he cried? How sorry he was? So disappointed you weren't a deer. Those are the memories a man treasures.

Think back to that night of romantic adventure, when your budding, beautiful daughter eloped with the village idiot. What childless couple ever shares in such a wonderful growing experience? Could a woman without children equal the strength and heroism of your wife when she tried to fling herself out of the bedroom window? Only a father could have the courage to stand by–ready to jump after her.

The childless couple lives in a vacuum. They try to fill their lonely lives with dinner dates, theater, golf, tennis, swimming, civic affairs and trips all over the world.

The emptiness of life without children is indescribable.

See what the years have done. He looks boyish, unlined and rested. She is slim, well-groomed and youthful. It isn't natural. If they had kids, they'd look like the rest of us–tired, gray, wrinkled and haggard. In other words, normal.

## *A housewife's world*

The kitchen faucet is dripping
Thristy, I am holding the coke and sipping
'Been watching the television which was becoming blurry
As I spoke on the telphone, my speech was becoming slurry
My coat, though not warm enough is very furry
What a rush! The customers at the store are in a hurry
By 12:00, I've to make chicken curry
At 2:00, I've to pick up Laurie
If I'm late, which I may be, I will feel sorry.

**Suneetha V.**
**Maryland**

తెలుగు కళాసమితి, న్యూజెర్సీ కార్టూన్ల పోటీలో బహుమతి పొందిన కార్టూన్!



NRI Services

# "I couldn't go to an Ivy League School. But I want to make sure my children do!"



## Introducing
## ANZ Grindlays **Children's Graduate Plan**

As a parent, it's your dream to send your children to the best School. But you know how expensive education in an Ivy League School is - a professional course in management, medicine, engineering or law can cost you upward of $ 40,000 a year.

### Tax benefits and rapid growth

Now ANZ Grindlays Bank can make your dream a reality. With Children's Graduate Plan. A unique savings plan which offers the added advantage of tax exemption.

The plan works under the provisions of the Uniform Gifts to Minors Act (UGMA). You can gift up to $ 10,000 each year per parent, to each of your minor children. Your gift to your child is free from US Gift Tax. When combined with the high returns of an FCNR deposit, the growth opportunity created is a benefit available only to NRIs.

### Choose your own savings program

Depending on your income, you can decide on how much you want to save every year. Your deposit will be placed under the FCNR program of RBI. This way, your savings earn very high returns, plus, you also save on taxes.

This excellent opportunity comes to you from ANZ Grindlays Bank, India's first and largest foreign bank, offering a range of products and services tailor-made for NRIs.

Discover ANZ Grindlays Children's Graduate Plan. And let your NRI status work to your children's advantage.

---

*These deposits are offered under the Foreign Currency Non Resident Deposit Plan of the Reserve Bank of India, and are subject to the rules and regulations governing these deposits.*

*The deposits are not insured by FDIC or any other deposit insurance corporation in the USA.*

**Talk to Mr. Anil Chaturvedi, Vice President and Senior Representative or Mr. Suresh Kumar, Asst. Vice President and Representative, before you decide on your next savings plan.**

# CALL 1-800-6767-NRI

For more information, mail this coupon.

"I want to make sure I can afford to send my children to an Ivy League School. Please rush my free ANZ Grindlays Children's Graduate Plan Information Package."

(Please fill in capital letters)

Name: ____________________

Address: ____________________

City: __________ State: __________ Zip: __________

Telephone (Day): __________ (Home): __________

Please mail to: Mr. Anil Chaturvedi, Vice President & Senior Representative (Americas), ANZ Grindlays Bank, 120 Wall Street, New York, NY-10005, USA. Tel.: (212) 820-9800/1-800-6767-NRI

**ANZ Grindlays Bank**
Non Resident Indian Services

120, Wall Street, New York, NY – 10005, USA. Tel.: (212) 820-9800/9107 9112/9132/9133/9134/1-800-6767-NRI.

Ogilvy & Mather Direct 3362

**MATRIMONIALS..JUNE 1993**

**F93055302:** From Dr., Engr., or other professional brahmin boys for a very fair, beautiful brahmin girl, 19, 5'3",B.Sc. Statistics, Bharadwajasa Gotra. Pl.w.r.t the follwoing address

**F93065401:** From Telugu Brahmin professional boys either citizens or about to get green cards for pretty fair 5'1" Dentist girl presently in India. Parents in Africa. Both brothers and sisters settled in US. Write 655,S.Fair Oaks Ave. #J-113, Sunnyvale, CA 94086.

**M93053202:** Arya Vysya Medical Graduate, 30 yrs. in India invites alliance from Arya Vysya Girl, U.S.Cit/Res/Stu. Pl. contact (201) 515-0349.

**M93053302:** Arya Vysya Medical Resident in US, 30 yrs. invites alliance from Arya Vysya Girl, preferable a Medical Graduate. Pl. contact (201) 515-0349.

**M93053402:** Brahmin Med. Grad. MS, Neurosurgery, 5'8",32, handsome, in Madras Govt. serive, seeks alliance from educated and accomplished brahmin girls in US. Pl.w.r.t. the following add.

******************************

Address for Correspondence: 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent to be sent to the advertiser. **Please note that TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.**

******************************

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters daughters and sons) the matrimonial ad appears three consecutive times free of charge. If they would like to continue the ad for three times in a batch a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert. **We request the members not to insert on behalf of not-immediate family. Please request them to become members.**

******************************

**Coding: 1st ltr. M or F. Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No. of times appeared.**

******************************


Dr. Vijaya Radhakrishna, M.D., F.A.A.P.
announces with pleasure
the association of
Dr. Subramanyam Ganti, M.D., F.A.A.P.
in her Pediatric Practice
on July 6th, 1992

155 Stelton Rd.
Piscataway, NJ 08854
(908) 752-8442

Williamsburg Commons
Aver Court Bldg. 8B
East Brunswick, NJ 08816
(908) 390-7552


## ఆడబాప

దాస్యంలో పుట్టి
దాస్యంలో పెరిగి
దాస్యానికే అంకితమైన
ఓ అభాగిని వృత్తాంతమిది.

చారిత్రక నేపథ్యంలో
మానవవిలువలు స్పృశించనికాలంలో
స్వార్థం కార్చిచ్చులా
చెలరేగిన సమయంలో,
అంతా తమదేననే అహం
నిండిన తరుణంలో,
కూటికీ గూటికీ నోచుకోని
ఓ దీనురాలి కథనమే ఇది.

'బాంచెన్ దొరా! నీ కాల్మొక్కుతా'
అని బహిరంగంగా బానిసత్వమే
జీవితమని భావించిన రోజులవి.

భూస్వామ్యవిధానం ప్రజ్వరిల్లింది
మదమే భూవలయమంతా నిండింది
కర్కశత్వమే కాటువేసింది
మానవత్వమే మంటగలిపింది.

జమీందారులు, జాగీర్దారులు
దేశ్‌ముఖుల్, దేశ్‌పాండేలు
పటేల్‌లు, పట్వారీలు
ఎవడైతేనేం!
ఒక్కొక్కడో హంతకుడు
నరహంతకుడు.

చిన్నతరహా ఛెంగిజ్‌ఖాన్‌లు,
తామర్లేనులు,
వాళ్ళ దౌర్జన్యమే
వాళ్ళ కాఠిన్యమే
వాళ్ళ మృగతృష్ణయే
వాళ్ళ పైశాచిక ప్రవర్తనయే
'దాసి' విధానానికి మూలం.

అల్లారుముద్దుగా తల్లి ఒడిలో
నిద్రించాల్సిన పసిబాల
ఆటలతో మాటలతో లోకాన్నే
పరవశింప చెయ్యాల్సిన ముద్దుపాప
రక్తమాంసాలతో ఆడుకున్నారంటే!
విచ్చలవిడిగా రతికి బలిచేశారంటే
దిక్కులేని తనే యింకోదిక్కుగా
రూపొందించారంటే
ఏమనాలి?

అయినా
తనదంటూ ఏంలేక
తనకంటూ ఎవ్వరూలేక
ఏకాకినిగా
అభాగినిగా
రూపురేఖలు సన్నగిల్లిన
నిండుజవ్వనాన్ని
పరవారికోసం సాగించిందంటే
ఏమనాలి?
ఎంతకని ఏడ్వాలి?

— డా. వకుళాభరణం లలిత
*Hyderabad, AP*

# 7. అమెరికాలో ప్రపంచ మహాసభలు

'శ్రీనివాస్', Rockland

వచ్చేనెలలో WTC'93 కి న్యూయార్క్‌లో ఎంతో భారీ ఎత్తున సన్నాహాలు జరుగుతున్నాయి. కన్వెన్షన్ అధినేతలంతా చాలా నెర్వెస్ అయ్యే సమయంకూడా వచ్చింది. ఈ సందర్భంలో మొన్న ఒకాయన 'ఏమండీ శ్రీనివాస్ గారూ – ఈ మహాసభల ఆదర్శమేమిటి? అని. అసలు ఇంత డబ్బు, వ్యయప్రయాసలుపడి ఎవరిని సుఖపెట్టినట్లు – ఉద్ధరించినట్లు? అసలీసభలవసరమా? మరిన్ని మనస్పర్థలు మనమిత్రుల్లో ఏరికోరి తెచ్చుకుందుకా' అని! అడ్డుప్రశ్నలు వెయ్యడం మొదలెట్టాడు. ఆయన మాటలు కొన్ని నిజం అనిపించి నాలో సంచలనం కల్గించాయి. నిజాలు, వున్నదున్నట్లు వ్రాసి నెమరువేసుకోవడంలో తప్పేమీలేదనిపించి ఈ విధంగా వ్రాస్తున్నాను.

రెండు డికేడ్స్ క్రితం 1971లో శ్రీ పి.వి. నరసింహారావుగారు చీఫ్ మినిస్టరుగావున్న రోజుల్లో ఈ ప్రపంచమహాసభల ప్రసక్తి, ఆలోచన మొదటిసారిగా వచ్చింది. దాని ప్రతిరూపంగా 1975లో శ్రీ వెంగళరావుగారి హయాంలో ప్రప్రథమంగా, ఆ తరువాత 198 1లో మలేషియా, 1990 మారిషస్‌లోనూ, మూడు సభలు జరుపుకున్నాం. ఇవిగాక 1992 లో న్యూయార్కులో మరో ప్రపంచసమావేశం జరగడం ఘనంగా జరిగాయి. మొదటిసభలు మహావైభవంగానూ, మిగతావి ఉత్తి వైభవంగాను – మొత్తానికి అందరూ సంతృప్తిపడ్డారు. ఈ మహాసభల ఆశయాలు (ముఖ్యంగా మొదటి సభలకు) మూడు.

1. To bring together on a common platform the Telugu people and lovers and telug all over the world for exchange of views and strengthening of cultural and linguistic bonds.

2. To start an International Telugu Institute to play a bigger role to foster better understanding through cultural contacts and

3. to exchange delegations of study teams, scholars, writers, artistes and youth.

వీటి పర్యవసానంగా ఇంటర్నేషనల్ తెలుగు ఇన్స్టిట్యూట్ 1975లో వెలిసింది. వారి పబ్లికేషన్స్, చేస్తున్న కృషి చాలా వున్నా– ప్రవాసాంధ్రులమీద మాత్రం పెద్ద ప్రయోజనం ఉన్నట్లు కనిపించడంలేదు! The conferences by themselves were successful in that they brought us together in hordes, gave us a forum to express ourselves, meet old friends, provided excellent cultural programs both by local and by Artistes from Andhra Pradesh and also great food! సామాజిక, శాస్త్ర, సాంకేతిక, సాహితీ, సాంస్కృతిక, కళారంగాల మీద చర్చలు, నవయుగ తెలుగుల ఉన్నతికి, అభివృద్ధికి అవకాశాలు, తెలుగు ఆణిముత్యాలను ఆదరించడం కూడా జరిగాయి. కానీ ఇంతకు మించి ఈ సభల ప్రభావం ప్రజలమీద ఏమీలేదు, మొట్టమొదటి సభ మినహాయించి. మెజారిటీ తెలుగుప్రజ (ఆరున్నర కోట్లు)ఆంధ్రాలో ఉన్నారు. ఈ సభలు మరేదేశంలోనో జరుగుతే సామాన్య ప్రజలు, నిజమైన ప్రామిసింగ్ కళాకారులు, కథానికులు పాల్గొనే అవకాశంలేదు. ఇదీకాక ఈ సభలు ఎంతో వ్యయంతో కూడినవి. రేపు రానున్న మహాసభలలో – రెండు మిలియన్ల (ఓ మిలియన్ సభలకు, మరో మిలియన్ హోటళ్ళకు, మిగతావాటికి) పెట్టి మనం గణించిందేమిటి అని ప్రశ్నించుకుంటే నిజం చేదుగానే ఉంటుంది. అమెరికాలో మనకో బిల్డింగ్ కానీ, చిన్న రిసెప్షన్ సెంటర్‌గానీ స్థాపించలేకపోయాం. వీటన్నిటి పర్యవసానం మనస్పర్థలూ – మరో కొన్ని అసోషియేషన్సు కుక్కగొడుగుల్లా ప్రతి దేశంలోనూ... ఈ ప్రపంచ మహాసభలు, ఇంతకుముందు కొందరు వ్రాసినట్టు హైదరాబాద్‌లో 4 సంవత్సరాలకోసారి చేసుకుంటే బాగుంటుంది. అందరు తెలుగు ప్రజలకు అందుబాటులో వుండి వాళ్ళు కొద్దిగా డబ్బులు చేసుకుని, వాళ్ళ వస్తువులు – సామగ్రిని అమ్మే అవకాశంకూడా ఉంటుంది. అదే సమయంలో తానా, తదితర ప్రవాసాంధ్రులు – యూరప్, మలేషియా, మారిషస్, సౌత్‌ఆఫ్రికా, ఆస్ట్రేలియా, ఫీజీ సంస్థలుకూడా తమ మీటింగ్‌లు ఆంధ్రాలో చేసుకుంటే – సాదా తెలుగుజనానికి మన గురించి తెలుసుకునే అవకాశం, కమ్యూనికేషన్స్ ఏర్పడుతాయి. అందుకని మన తానా మొదటి – మూడవ సభలు నార్త్ అమెరికాలోనూ, రెండవ సంవత్సరం గ్లోబల్ తెలుగు కన్వెన్షన్స్ (యూరప్, ఆస్ట్రేలియా,ఆఫ్రికా, మారిషస్, మలేషియా వగైరాలు), నాలుగవ సంవత్సరం హైదరాబాదులో చేసుకుంటే అందరికీ మేలుచేసినవాళ్ళమవుతాం. మనకూ, మనపిల్లలకూ అన్ని దేశాలూ, ఆంధ్ర చూపించినవాళ్ళమవుతాం. మనమందరం రిచ్ కజిన్స్‌గా గాక మన కల్చర్‌ని కాపాడుతున్న ప్రవాసాంధ్ర తెలుగుసోదరులుగా పరిగణించగలరు. అదీగాక రెండో కారణం: యిక్కడ ఈ ప్రపంచసభలను జరపాలంటే ముఖ్యంగా ఎంతో డబ్బు అవసరం. డొనేషన్స్ లేకుండా కేవలం రిజిస్ట్రేషన్ ఫీ తో వీటిని నడపలేం. అందుకని బెనిఫాక్టర్స్, గ్రాండ్ బెనిఫాక్టర్స్ కావాలి. వాళ్ళకి మరి పదవులివ్వకపోతే మన పరువుదక్కదు. కానీ, వాళ్ళకు పనులుచేయడానికి టైముండదు. పనిచేయగలిగేవాళ్ళకు పదవులు, అప్రీషియేషన్స్ లేకపోవడంవల్ల తమ చాకచక్యాలన్నీ చూపించలేక సణుగుతూ పనిచేస్తారు. ఇక మూడో కారణం: మనకూ, ముఖ్యంగా మనపిల్లలకూ, మన స్టేజిమీద మన ప్రవర్తన వింతగా కనిపిస్తుంది. కల్చరల్ ప్రోగ్రాములకన్నా, స్పీచ్‌లూ, పరిచయాలు చేసేవారి గొడవా, దండలు వసే, వేయించుకునేవారి హడావిడి హెచ్చు. ఇదంతా చూస్తూ మనం, పైదేశంనుండి వచ్చిన ఆర్టిస్టులంతా గినీపిగ్స్‌లా చూస్తూ కూర్చోవాలి. వీరినందరినీ సన్మానం చేయవద్దని అనడంలేదు. ప్రైవేట్‌గా, స్పెషల్ బాంక్వెట్‌లోనో లేదా ఆయా విభాగాల సమావేశాల సమయంలోనో ఈ అవార్డులివ్వమంటే మైన్ స్టేజిమీది మాత్రం మా టైం వృధా చేయకండి అని పొరపాటున ఎవరయినా ఓ పెద్దమనిషి చెప్తే కోపం వస్తుంది ఈ పెద్దలకు. ఈ సభలు మనహయాంలో ఇలాగే జరుగుతాయి. మరొకటి. మన పిల్లలకు మన కల్చర్ అంతా అర్థం కాదు. వాళ్ళ జీన్స్‌లో ప్రవహించే రక్తం మనదే గనుక, మన సంస్కృతి, బ్రెన్స్ సమానంగా పంచుకొంటున్నారు. కొత్తగా వస్తున్న గేమ్‌షోల మీద, గర్బా, వైస్ట్రన్, భాంగ్రా డాన్సులమీద ఆసక్తి చూపిస్తున్నారంటే అది మున్ముందు రాబోయే తెలుగు అమెరికన్ కల్చర్ అని సర్దుకపోవాలి. ఇలాంటివి నచ్చనివాళ్ళకు ఇంతకుముందు వ్రాసినట్టు ఆంధ్రాలో సభలు జరుగుతే కొంత మనశ్శాంతిని కలిగించినవాళ్ళమవుతాం!

జూలైలో జరిగే WTC '93 సభలకు రండి. ఈ కన్వెన్షన్ సరికొత్త పంథాలో, పైనుదహరించిన అంశాలను దృక్పథంలో పెట్టుకుని 5 రోజులు, వందకు పైగా సుప్రసిద్ధ తెలుగు ఆర్టిస్టులను, నవయుగ వైతాళికుల సమ్మేళనంతో, తానా పత్రికలో వ్రాసినట్లు ఓ సాంస్కృతిక మహా యజ్ఞంగా ప్రజ్వరిల్లి, పదివేలమంది తెలుగులనాకర్షించి బ్రహ్మాండంగా జరిగే సూచనలున్నాయి. అయిదురోజులు ముచ్చటగా, ఎనిమిది భోజనాలు పెట్టి, సినిమావాళ్ళందరినీ చూపించి, ప్రతిరంగం నుంచి విచ్చేసిన కళాకారులతో కలసి మెలసి తిరిగే అవకాశం కల్పించి, పిల్లలకు బేబీ సిట్టింగ్, యూత్‌కి ఫంక్షన్స్, స్నేహితులు, సన్నిహితుల సమావేశంలో కులాసాగా కాలక్షేపంచేసే అవకాశాలున్నాయి. అదీగాక మున్ముందు మీరు ఇటువంటి సభలనేర్పాటుచేసే సమయం రావచ్చు. వీటిని చూసి మీ అభిప్రాయాలను ఏర్పరచుకునే అవకాశం కూడా కలుగుతుంది.

ఎన్నో కన్వెన్షన్స్ చూసే అవకాశం లభించి, అనుభవం గడించి, వాటినుండి నేర్చుకున్న పాఠాలను కొన్నింటిని అన్ని సభలకు ఉపయోగపడుతాయని ఈ క్రింది పది సూత్రాలను వాస్తున్నాను.

1. Follow the organizer's guidelines as they spend lots of man-hours voluntarily and come up with a program within the constraints.

2. Do not criticize everyone and everything - Please learn to appreciate also.

3. Plese do not exaggerate any thing, but be truthful.

4. Donot gossip or give credence to rumours.

5. Please do not exchange pleasantries during in the meeting rooms when the meeting is on as this will be disturbing to everybody.

6. Please do not become impatient as the cultural shows get delayed.

7. Please do not spy on your youth, especially on the dance floor, but trust them.

8. Please do not leave your kids in the corriodors of your hotel loitering. It is annoying to everybody.

9. Please do not forget that you are one of the participants and please cooperate with the organizers, especially at food lines.

10. Please remember that this is your conference adn its success depends on you.

( ఈ వ్యాసంలోని అంశాలు, అభిప్రాయాలు అన్ని రచయిత స్వంతంవి.... సంపాదకులు)

## ఆత్మ పరిశీలన

ప్రియమైన బావకు-

నీ 'వీణ' శుభాకాంక్షలతో వ్రాయునది. క్షేమమని ఆశిస్తాను. చాలా రోజులకు నా నుంచి లెటర్ అందుకున్నావు కదూ! ఆశ్చర్యంగా వుందా? నేను విన్న విషయాలు నీకు లెటర్ వ్రాసేలాపురిగొల్పాయి. నేను యిలా చనువుచేసి వ్రాస్తున్నందుకు 'అపార్థం' చేసుకోవుగా! నీ చిట్టి మరదల్ని నీ చిన్ననాటి నేస్తాన్ని కనుక ఇలా చనువు తీసుకోవటంలో 'తప్పు లేదనే' అనుకుంటున్నాను.

"బావా! చదువు, సంస్కారం ఉండి కూడా నీవలా బిహేవ్ చేసావని, నేను కలలో కూడా అనుకోలేదు. అత్తయ్య, మామయ్య ఒక్క కొడుకువని నిన్నెంత గారాబంగా పెంచారు? నీ కోసం వాళ్ళు అహర్నిశలూ ఎంత శ్రమించారు?నీక్షేమం, ఆనందం కోసం వాళ్ళెంత కలవరించారు? నీ ఉన్నతి కోసం వాళ్ళెంత తపించి పోయారు? అలాంటి అమృతమూర్తులను ఈనాడు నీవిలా విరాదరణకు గురిచేయటం భావ్యమా బావా?

వాళ్ళు నీ యెడల చూపిన ప్రేమాభిమానాలకు సంబంధించి ఒక్క సంఘటన కూడా నీకు గుర్తుకు రావటం లేదా? వస్తే నిన్ను తప్పక కదిలించి ఉండేదవి నా బావను! లేక, గుర్తుకొచ్చినా మరిచినట్లు నటిస్తున్నావా?

నీ గురించి మేమంతా ఎంతో ఉన్నతంగా ఊహించాము. కాని బావా! నీవందుకు పూర్తి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నావు. అసలిప్పుడు నేనే కనుక నీఎదురుగా ఉండిఉంటే నీ రెండు చెంపలూ వాయించేదాన్ని. ఆవేదనతో లోలోపలే తల్లడిల్లుతున్న అత్తయ్య, మామయ్యను చూస్తుంటే, నీమీద నా కంత పిచ్చి ఆవేశం వస్తున్నది. ఛా! ఛా? నీ సంస్కారమంతా ఏ గంగలో కలిసింది బావా? వివాహం చేసుకున్నంత మాత్రాన నీలో ఇంత క్రూరమైన మార్పు రావాలా?"

చూడు బావా! భార్య మీద వ్యామోహం ఉండకూడదని, ఆమె అభిప్రాయాలకు విలువనివ్వకూడదనీ నేననను. ఎలా అనగలను? నేనూ ఓ మగవాడి భార్యనేకదా! కాని గ్రుడ్డిగా మూర్ఖంగా బిహేవ్‌చేస్తేనే వస్తుంది చిక్కంతా పెళ్ళాడిన మగవాళ్ళంతా నీలాగా కని, పెంచిన తల్లిదండ్రులను గాలికి వదిలేసి, పెళ్ళాం కొంగు పట్టుకోవటమే పరమావధిగా భావిస్తున్నారా?

నీకు కాస్త జలుబు చేస్తేనే రాత్రింబవళ్ళూ నీ మంచంవద్దనే కూలబడి, వాళ్ళలా సపర్యలు చేసేవాళ్ళు కదా! అలాంటిది ఈనాడు వాళ్ళు వృద్ధాప్యంలో అనారోగ్యంతో బాధపడుతుంటే సేవలుచేయవలసిందిపోయి ఒక్క చల్లని ఓదార్పు వాక్యానికయినా వాళ్ళు నోచుకోలేదా? పైపెచ్చు చీత్కరిస్తావా? వాళ్ళనా స్థితిలో వదిలి భార్యతో షికార్లు చేస్తావా? రోజంతా వారి కోసమే నిన్ను 'స్పెండ్' చేయమని అనటం లేదుగా! ఆఫీసు నుంచి రాగానే పసిపిల్లలకుమల్లే ఒక్క మాట ఆప్యాయంగా మాట్లాడితే, వాళ్ళకెంత శాంతంగా ఉంటుంది! ఇందులో నీ సొమ్మేమీ పోదు కదా!

ఆనాడు వాళ్ళు వేలకు వేలు ఖర్చుచేసి చదివించారు కనుకనే, ఈనాడిలా గొప్ప ఆఫీసరువై కులుకుతున్నావు! అది వాళ్ళ డ్యూటీ, నేనూ కాదనను! కాని వాళ్ళపట్ల నీ కర్తవ్యంమాటకూడా ఆలోచించాలికదా! పుణ్యక్షేత్రాలకు వెళతామని నోరు తెరిచి అడిగితే "హేళన" చేస్తావా? వాళ్ళనలా హేళనచేసి వంపించటానికి నీకు మనస్సెలా ఒప్పింది బావా? వెరీ బాడ్ బావా! వెరీ బాడ్!

"పెద్దవయస్సులో వాళ్ళుమరలా మనకు పసిపిల్లలతో సమానమన్న" -ఒకే ఒక్క సునిశిత విషయాన్ని నీవు గుర్తుంచుకో! వాళ్ళను కాస్త ప్రేమగా పలకరించు! అదే వాళ్ళకు వేయి ఏనుగుల బలాన్నిస్తుంది. వాళ్ళు కేవలం నీనుంచి ఆశిస్తున్నది ఆప్యాయతేకాని- ధనాలూ, మాన్యాలేమీ కాదుకదా!

నాకు వాళ్ళేదో బరువై, భారమై నీ వద్దకు పంపే ఉద్దేశ్యంతో ఇలా రాస్తున్నానని మాత్రం అనుకోకు! నేను, రమేష్ వారినెంత బాగా చూసినా కూడా వాళ్ళ మనస్సు నీ చుట్టూనే ఉన్నది ఏదో గిల్టీగా లోలోన ఫీలవుతున్నారు. వాళ్ళ మూగవేదనను అర్థం చేసుకున్నదాన్ని కనుక, ఇలా సాహసించి వ్రాస్తున్నాను. నిన్ను, నీ వొక్కసారి 'ఆత్మ పరిశీలన' చేసుకొని, వీలయినంత త్వరలో నీ కర్తవ్యాన్ని నీవు నిర్వర్తిస్తావని ఆశిస్తూ"..........

నీ చిట్టి మరదలు

—"వీణ"

—ఎమ్. వింధ్యారాణి

## జననీ!

ప|. పలికించవే జననీ
నీ హృదయవీణను
వినిపించవే నాకు
కోటిరాగాలను....|పలికించవే|

చ| ఆపదలే ఓపలేక
ఆశలనే పెంచుకుని
జగమంత నీవని
వెదకి వెదకి అలసితిని.....|పలికించవే|

చ| పూచిన ప్రతి పూవుతో
నీకు పూజ చేసెదను
నా మొరలే ఆలకించి
నను కరుణించవే......|పలికించవే|

చ| నా పాలిట తల్లివని
నాకు దివ్యజ్యోతివని
నీ యెదుటే నిలుచుండి
నీకు హారతిచ్చితిని.....|పలికించవే|

– నాగలక్ష్మి కొంకపాక

*Schiller Park, IL*

## రేషన్ కార్డు

* 'మీరు చక్కెర, బియ్యం, గోధుమలు వాడటం తగ్గించాలి. అందుకని మీరేం చెయ్యాలంటే ...' చెప్పబోతున్నాడు డాక్టర్.

'ఏమైనా చేస్తానుగానీ, నా రేషన్ కార్డ్ మాత్రం మీ కివ్వను' గట్టిగా చెప్పాడా పేషంటు.

– గొల్లపూడి శైలజ

మీకు తెలుసా?

ప్రపంచం మొత్తం మీద పెద్ద గంట మాస్కోలో వుంది.

అమెరికాలోని కాల్గెట్ భవనం మీద అతి పెద్ద గడియారం వుంది.

అత్యంత వేడిగా వుండే ప్రదేశం అజీజియా. ఇది లిబియాలో వున్నది.

## కావాలి...

అలరించే అందానికి ఆస్వాదన కావాలి
బాధాతప్తహృదయానికి అనురాగం కావాలి
మురళీరవానికి పెదవులు కావాలి
వెన్నెల కురవాలంటే జాబిలి కావాలి
మనిషి మనుగడకు ఊపిరి కావాలి
నా మనసుకు నీ మనసే కావాలి!

–రామరాజు వంశీధర్

*Hyderabad, AP*

శివశంకరస్వామివారు (పూర్వాశ్రమంలో తల్లావఝ్ఝల శివశంకరశాస్త్రిగారు) 1938లో నేను తెనాలిలో ప్రాక్టీసు చేసే రోజుల్లో ఒకరోజు ఉదయం సంచీతో హడావుడిగా వచ్చి "అర్జెంటు పనిమీద బెజవాడ వెళ్తున్నాను" అన్నారు. "ఉండండి. రేపయితే నేనూ వస్తాను" అన్నాను. "కుదరదు, వీరరాఘవస్వామిగారితో కూడా చెప్పి బయలుదేరాను, అర్జంటు" అన్నారు. "శాస్త్రిగారూ, ఇవాళ మా ఇంట్లో బొబ్బట్ల పిండి వంట" అన్నాను. "మరి, ఆ మాట ముందు చెప్పలేదేమి! అయితే, ఇది ఎమర్జెంటు పరిస్థితి; అంచేత ప్రయాణం రేపటికి వాయిదా పడింది!" అన్నారు మా కోర్టు భాషలో. మర్నాడు ఇద్దరమూ కలసి బెజవాడ వెళ్ళాం.

ఆ తర్వాత ఇష్టాగోష్ఠిలో వీర రాఘవస్వామిగారితో శాస్త్రిగారు అర్జంటుకు, ఎమర్జెంటుకు తేడాలు ప్రాక్టికల్‌గా ఎలా చూపారో చెబ్తే, శివశంకరశాస్త్రిగారి సహజ చాతుర్యానికి, మిత్ర వాత్సల్యానికి ఎంత ఆనందపడ్డారో!

## A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

### 'Non-Resident (Non-Repartriable)' (NRNR) Deposit Scheme.

Our interest rates on NRNR Fixed deposits (w.e.f 4th February, 1993)

| | | |
|---|---|---|
| **6 Months to less than 1 year** | - | **17% p.a.** |
| **1 Year and above but upto maximum of 3 years** | - | **18% p.a.** |

* Deposits maintained in Indian Rupees.
* Deposits accepted at any of our branches in India.
* Interest paid monthly (discounted), quarterly or reinvested for better yield on quarterly basis.
* Contracted rate of interest continues even after depositor becomes resident, till maturity of the deposit.
* Exemption from Gift Tax for one time gifting to NRIs.
* Can also be gifted to close relatives or any charitable trust in India.
* Free from Indian Income Tax.

**बैंक ऑफ़ इंडिया** (भारत सरकार का उपक्रम)

**Bank of India** (Government of India Undertaking)

HEAD OFFICE: Express Towers, Nariman Point, Bombay 400021, India
NEW YORK BRANCH: 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
SAN FRANCISCO AGENCY: 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
WEST INDIES BRANCH: P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies
FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS PLEASE CALL OUR TOLL-FREE NO: 1-800-232-2828

INVESTMENT SERVICES

## DISCOUNT COMMISSIONS ON STOCKS AND BONDS





VAIKUNTA MURTY GULIVINDALA
VICE PRESIDENT
WESTMINSTER SECURITIES CORPORATION
MEMBER
NEW YORK STOCK EXCHANGE, INC. & SIPC
19 Rector Street 11th floor
New York, NY 10006
1(800) 553-6428
1(212) 480-2503
Fax: (212) 480-2549

SERVICES INCLUDE:

* Stocks and Bonds
* Bonds for Children
* Mutual Funds
* Treasuries and Tax Exempt Bonds
* IRA and Pension Plans
* Portfolio Management

* Accounts insured up to 10 million dollars.
* Commissions less than Schwab and Fidelity.
* The growth of your money is our primary interest.

* Clearing agent: Pershing/DLJ Securities

# శాతవాహనుని రాచ్చిప్ప

ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్,Hyderabad, AP

సిద్ధాంతాలు ప్రతిపాదించడంలోనూ, వ్యాఖ్యానించడంలోనూ సర్వమంగళానికి ప్రత్యేకమైన నైపుణ్యం ఉంది. అందుకే సర్వమంగళాన్ని కొందరు తమాషాగా సిద్ధాంతం అనే పిలుస్తారు.

ఆ మధ్య ఎవరో తెలుగు అక్షరాలను గుండ్రంగాకాక, కోతులుగా, కొంగలుగా వ్రాయడం చూచాడు సర్వమంగళం. దానితో పెద్ద సిద్ధాంతం ఒకటి చేసి తెలుగుభాష అదిఖ రోష్ఠిలో నుండి పుట్టినదని, దీనికి, అరబ్బీకి సోదరభావం ఉందిపొమ్మని బల్లగుద్ది చెప్పాడు. 'నే నొక వేళ చెప్పింది నమ్మినా నమ్మక పోయినా ఒక శతాబ్దం తరవాత ఇది నమ్మడం ఖాయం' అనేశాడు.

అంతే కాదు, సర్వమంగళంలోని మరో ప్రత్యేకత – కాలాన్ని, దేశాన్ని బట్టి సిద్ధాంతాలు మార్చి వెయ్యడం, తొలి రోజుల్లో ఆయన మానవుడు కోతి నుంచి పుట్టాడంటే నమ్మేవాడు కాడు. కాని ఎందుకో ఉన్నట్లుండి హఠాత్తుగా కలిగిందొక భావం. ఒక నాడు వీధిలో ఎవరో ఒక అమ్మాయి మోకాళ్ళ పైకి గౌను వేసుకుని పెదవులకు లిప్‌స్టిక్ పూసుకుని సిగరెట్ కాలుస్తూ వెళుతున్నదట! ఆమెను చూస్తూ చూస్తూ హఠాత్తుగా ప్రవచించాడు – 'మానవుడు కోతినుండి రావడం నేను నమ్ముతా'నని.

వీనితో పాటు సాహసం కూడా సర్వమంగళానికి వెన్నతో పెట్టిన విద్య. ప్రకాశం పంతులుగారిలా కాక పోయినా కొట్లాటలు, బస్సులోను, హోటలు సర్వరుతోను, రిక్షావాడితోను ఎప్పుడు వచ్చినా సరే, 'కొట్టరా – కొట్టు' అంటూ గుండెపై చొక్కా గుండీలు విప్పుతుండేవాడు. ఈ సాహసాన్ని చూచి ఎవరో అన్నారు నీవు రాజకీయాలలోకి పోతే బాగుండేదని. సర్వమంగళం 'చిత్తం నాకా యోగ్యత లేదండి. అబ్బో! తాగడం, వ్యభిచరించడం, మోసగించడం, నమ్మినవాళ్ళని ముంచడం, నమ్మని వాళ్ళని అందలమెక్కించడం, ఇవన్నీ మహా విద్యలు. నేనందుకు అనర్హుణ్ణి.' అని చెప్పాడు వినయంగా.

అయితే సర్వమంగళానికి ఇన్ని ఉన్నా లక్ష్మి మాత్రం నిలకడగా లేదనే చెప్పవచ్చు. అందుకొక కారణం, వచ్చిన డబ్బు వచ్చినట్లు ఖర్చు చెయ్యడం. ఎవరో చెప్పారు – 'రాజకీయ బాధితులకు భూములు ఇస్తున్నారు. అప్లై చేసుకో'మ్మని. సర్వమంగళం బాగా ఆలోచించాడు. 'తాను రాజకీయ బాధితుడే. ప్రభుత్వం హింసిస్తూ వసూలు చేసే ప్రతి పన్ను తాను నోరెత్తకుండా కడుతున్నాడు. ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా రుద్దే ప్రతి చట్టాన్ని తాను భరిస్తున్నాడు. ఈ మాటలే ఎవరితోనో చెపితే తేలికగా నవ్వి, 'పోవోయ్, జైలు, జైలుకూ పోవాలి' అన్నాడు. హారి రామా! ఏమి కాలం! తన మాటల కన్నా జైలువాళ్ళు వ్రాసి ఇచ్చే కాగితాల మీద సమాజానికెంత గౌరవం! 'పోయినానయ్యా జైలుకు.' హఠాత్తుగా ప్రకటించాడు నిజమేనా? అని పరిశీలించి చూస్తే స్వాతంత్ర్యోద్యమంలో మహా నాయకులతో పాటు ఇతని పేరు కూడా జైలు జాబితాలో ఉంది. సుబ్బారావు దగ్గరగా పిలిచి సర్వమంగళాన్ని అడిగాడు – 'నిజంగా నువ్వు జైలుకెళ్ళావా? ఏమో నాకు మాత్రం అనుమానంగా వుంది' అని.

నవ్వి చెప్పాడు సర్వమంగళం. 'ఇది వాస్తవం. కావాలంటే కాగితాలను అడుగు. సమాజం విలువలు మారాయి. వ్యక్తికన్నా వ్యక్తి సృష్టించిన కాగితాన్ని నమ్ముతుంది సమాజం...' అని ఒక సిద్ధాంతం ప్రతిపాదించి గుంటూరు పొగాకుతో సిగరెట్టంత చుట్ట తయారుచేసి కొస కొరికి వేస్తూ చెప్పాడు. ఆ రోజు రాత్రి నేను సినిమాకి వెళ్ళి స్నేహితుడితో మాట్లాడుతూ పొద్దుపోయే వరకూ అతని ఇంటిలో కూర్చుని సుమారు ఒంటిగంట ప్రాంతానికి వస్తున్నాను. ఆరాత్రి ఫైరింగు, కర్ఫ్యూ, ఈ గొడవలన్నీ జరిగాయట. నాకేం తెలుసు? వీధిలో నడుస్తుంటే పట్టుకొని ' ఏమయ్యా నీవెవరివి, రాజకీయ వాదివే కదా?' అని దబాయించారు. వాళ్ళ మాటలకు మండి, ' ఔను ఏం?' అన్నాను తీసుకెళ్ళి జైలులో పడేశారు. అందరి కన్నా కొంచెం మొండి వైఖరి ప్రదర్శించానని మరి రెండు రోజులు ఎక్కువ ఉంచి వదిలారు. అదీ సంగతి.' అని చెప్పి చప్పరించాడు ఇదేదో మహా కార్యం కాదన్నట్లు.

ఇటువంటి మహా గుణగణ విలసితుడైన సర్వమంగళం మన కథాకాలంలో, అనగా ఆరోజున ఉదయం సుబాబరావుగారి ఇంటికి వెళ్ళి రెండు వార్తలు ప్రతిపాదించాడు. మెదటిది తన ఉద్యోగం పోయిందని, సుబ్బారావుకు ఆశ్చర్యం కలగలేదు కాని విచారం మాత్రం కలిగింది. 'ఏం ఎందుకని?' అని ప్రశ్నించాడు.

'ఎందుకేమిటోయ్! ఆ ఆఫీసరనబడేవాడి తెలివికన్నా నా తెలివి గొప్పది కాబట్టి.' ఆత్మ విశ్వాసంతో చెప్పాడు సర్వమంగళం.

సుబ్బారావుకు బాధవేసింది. 'ఇంత తెలివి గల ఈ వ్యక్తికి ఈ లోపమేమిటి భగవాన్? పాపం, ఈయనను కుదురుగా ఒక ఉద్యోగంలో నాలుగు రోజులు ఉంచకూడదా?' అనుకున్నాడు.

'ఏం చేశావేమిటి?' ప్రశ్నించాడు

సర్వమంగళం నవ్వాడు. 'నేనేం చెయ్యలేదు. నిన్న సరదాగా రిసెర్చి సెంటరుకు వెళ్ళాను. అక్కడ ఒక పదిమంది పాత రాతియుగం మనుషులు కూర్చుని ఏదో కుస్తీ పడుతున్నారు. దీనిసారాంశమేమిటని ప్రశ్నించాను. వారు చెప్పారు – 'మాదల పుల్లయ్య మహాకవి ఏ కులంలో జన్మించాడని పరిశోధిస్తున్నాము.' అని. నాకు కోపం వచ్చి తిట్టాను. అవి సూటిగా ఆ రిసెర్చి సెంటరు అధిపతి లక్ష్మీపతికి తగిలాయి. సన్నగా గేడికొంగలా పండుకోతి ముఖమూ, కాటన్ సూటూ, ఇక్ష్వాకుల నాటి టై, వాడూ... కోపంతో వెళ్ళి మా డిపార్ట్‌మెంట్ హెడ్‌కు చెప్పాడు. ఆయన నన్ను పిలిచి చివాట్లు వేసి క్షమాపణ వ్రాసి ఇవ్వమన్నాడు. నేను చేసింది ధర్మమేనని బల్ల గుద్ది చెప్పాను. దాని కాయనకు కోపం వచ్చి 'పూర్ ఫెలో, తెలివి వున్నంత మాత్రాన చాలదు. దానికి మార్కెటింగ్ చేసుకోవటం కూడా ఒక ఆర్టే. అని నా పైనే ఒక సిద్ధాంతం ప్రతిపాదించి టెర్మినేషన్ ఆర్డరు చేతికిచ్చాడు.'అని చెప్పాడు.

సుబ్బారావు బాధ పడ్డాడు. 'సర్వమంగళం, నీ బ్రతుకేమో బాగా లేదు.'అని మాత్రం అన్నాడు.

సర్వమంగళం ఒక్క క్షణం ఆగి, 'నిజమే! ఆ మాటే రాత్రి నేను నాలుగైదుసార్లు అనుకున్నాను. ఈ లోకం ధర్మం మీద కాక మోసం మీద జీవిస్తున్నది. దీనిలో నాలాంటివాడు బ్రతకడం చాలా కష్టం. నిజం చెపితే వినడం ఎవడికీ ఇష్టం లేదు' అని నిట్టూర్చాడు. ఒక్క క్షణం ఆగి మళ్ళీ చెప్పాడు 'కాబట్టే నేనొక నిశ్చయానికి వచ్చాను – ఈ కుక్క సమాజానికి కావలసిందేమిటి? డబ్బు...డబ్బును పట్టే కదా అది విలువలను నిర్ణయించడం? అలాగే – అలాగే ఓ ఏడాదిలో మేడా, కారూ, లక్ష బాంక్ బాలన్సు లేకపోతే నా పేరు సర్వమంగళం కాదు, చూడు.' ప్రతిజ్ఞ పట్టాడు సర్వమంగళం.

సుబ్బారావు ఆశ్చర్యపోయాడు. సర్వమంగళం మామూలుగా మాట్లాడితేనే అది ప్రతిజ్ఞగా నెరవేరుస్తాడని తెలుసు. అలాంటిది ఇంత తీవ్రంగా ప్రతిజ్ఞ పట్టాడంటే ప్రపంచం తలక్రిందులైనా సరే, ఇది నెరవేరడం ఖాయం అని నిర్ణయించుకున్నాడు, సంతోషంతో, 'మరి?' అని ఏదో అడగబోతుండగానే సర్వమంగళమే చెప్పాడు – 'ఉదయమే ఉద్యోగంలో చేరాను' అని.

'ఏమి ఉద్యోగమది?'

'పురాతనవస్తు పరిశోధన శాఖలో సహాయకుని ఉద్యోగం.'

సుబ్బారావు చప్పరించాడు. 'లాభం లేదు, నీ ప్రతిజ్ఞ నెరవేరదు, సర్వమంగళం చప్పటి ఉద్యోగమది' అన్నాడు. సర్వమంగళం నవ్వి చెప్పాడు. 'చూడబ్బాయ్, ఉద్యోగం పోతే పోయింది కాని మా బాస్ ఒక సార్వకాలిక సత్యాన్ని చాప్పాడు. తెలివి వుంటే లాభం లేదు. దాన్ని మార్కెటింగ్

చేసుకోవడం చేతకావాలి, చూడు, 'క్రియాసిద్ధి స్సత్వే భవతి మహతాం నోపకరణే' ఏ ఉద్యోగనైతే నేమోయ్, సంపాదించడం చేతకావాలి కాని...

ఆ మరునాడు సర్వమంగళం హైదరాబాదు విడిచి పూనాకు వెళ్ళి పోయాడు. వెళ్ళాక రెండు మూడు జాబులు వ్రాశాడు. ఆ తరువాత క్రమంగా సుబ్బారావు తన బ్రతుకుతెరువులో పడి సర్వమంగళాన్ని నిత్యం స్మరించుకోవడం మానేశాడు.

* * * * * * * * * *

ఆరు నెలల అనంతరం దిన పత్రికలలో పెద్దవార్త పడింది.

'సర్వమంగళానికి సన్మానం, రాహులుని అస్థికలు లభ్యమైన వైనం' అని. ఆరోజు సుబ్బారావుకు తిరిగి సర్వమంగళం గుర్తుకు వచ్చాడు. ఆరోజు రాత్రి రేడియో, సర్వమంగళానికి జరిగిన సన్మానాన్ని ప్రత్యేక ప్రసారం చేసింది. మరునాడు ఉదయం దినపత్రికలో సర్వమంగళం ఫొటో, ముఖ్యమంత్రి అధ్యక్షత, గవర్నరు ఆవిష్కరణ, బ్రహ్మాండమైన సభాధ్యశ్యాలు వచ్చాయి. సుబ్బారావు పులకించి పోయాడు – 'నా సర్వమంగళం ఇంత గొప్పవాడైనాడా!' అని. ఫొటో ముద్దు పెట్టుకున్నాడు. వెంటనే ఒక సుదీర్ఘమైన లేఖ కూడా వ్రాశాడు.

ఆ తరువాత నాలుగు రోజులకే హైదరాబాదులోని పెద్దలంతా ఒక మంత్రిగారి అధ్యక్షతను సమావేశమై మన ఆంధ్రుడు, పదహారణాల ఆంధ్రుడు రాష్ట్రాంతర ఖ్యాతి సంపాదించాడు కాబట్టే ఆయననిక్కడ ఘనంగా సన్మానించాలని తీర్మానించారు. ఆ తీర్మానం అమలు చేయడానికి అక్కడికక్కడే విరాళాలు కూడా ఇచ్చారు కొందరు. అందులో మల్లెల వెంకయ్యగుప్త కూడా ఒకడు. సర్వమంగళం ఇక్కడ ఉన్నప్పుడు తన బాకీలో ఏభై పైసలు తేడా వచ్చిందని సర్వమంగళాన్ని బజారులో నిలబెట్టి కడిగిన ప్రముఖుడితడు.

సర్వమంగళానికి రవీంద్రభారతిలో సన్మానం చేసే తేదీలు నిర్ణయిం–చబడ్డాయి. కార్యక్రమం అంతా దినపత్రికలలో ప్రచురించబడింది. జనం పట్టరన్న అనుమానంతో సభను తరువాత నిజాం కాలేజీ గ్రౌండ్సుకు మారుస్తున్నట్లు ప్రకటించారు.

సుబ్బారావు ఉప్పొంగి పోయాడు. సర్వమంగళం వచ్చే రోజున వెళ్ళి ఆహ్వాన సంఘాన్ని కలుసుకుందామని వెళ్ళాడు. కాని సుబ్బారావుకు ఆహ్వాన సంఘం కార్యదర్శి దర్శనమే లభించలేదు. ఇక సర్వమంగళం దర్శనమా? అసంభం. విచారంతో వెనుదిరిగి పోయాడు. ఆ సాయంత్రం అయిదు గంటలకు స్పెషల్ ప్లేన్ మీద బేగం పేటలో సర్వమంగళం దిగాడు. నిజాం కళాశాలవరకూ బారులు తీర్చిన లక్షలాది జనం సర్వమంగళంపై పుష్పవృష్టి కురిపించినంత పని చేశారు. గ్రౌండ్సులో సభ ఏర్పాటయింది. అపూర్వ సభ, ఆ ఆహ్వాన పత్రాలు, ఆ సన్మానాలు, ప్రశంసలూ, ఫొటోలూ, సాక్షాత్తు బుద్ధ భగవానుణ్ణి చూసినట్లే పొంగి పోతున్నది ప్రజానీకం. ఈ అనంత జనసాగరంలో సుబ్బారావు తల కూడా వుంది.

సభ మూడు గంటలసేపు జరిగింది. సర్వమంగళం ఒక గంటసేపు గంభీర ప్రసంగం చేశాడు. 'నేను మీ వాణ్ణి, ఈ రాజధాని పౌరుణ్ణి' అని చెప్పినప్పుడు సభ మొత్తం కరతాళ ధ్వనులతో మరీ దిక్కులు పగిలి పోయేటట్లు చేసింది. సర్వమంగళ సన్మాన కార్యక్రమమంతా ముగియగానే అంతా ఇంటి ముఖం పట్టారు కాని సుబ్బారావుకు మాత్రం ఒక చిన్న కోరిక. ఎలాగైనా ఒక్కసారి సర్వమంగళాన్ని చూడాలి. చూచి...స్వయంగా 'ఇంత ప్రయోజకుడవి అయినావా?' అని అభినందించాలి. అంతే, అంతకంటే మరేమి కోరిక లేదు. కాని ఎలా? ఆ రాత్రి కూడా సర్వమంగళాన్ని కలుసుకునేందుకు వ్యర్థ ప్రయత్నం చేశాడు సుబ్బారావు. అతన్ని అసలు ఆ గెస్టు హౌసు పరిసరాలకే రానివ్వలేదు పోలీసులు.

ఒక పోలీసును పిలిచి చెప్పాడు సుబ్బారావు – 'సర్వమంగళం మా వాడయా, నా వాడు స్వయంగా. ..నా ప్రాణ మిత్రుడు' అని, పోలీసు నవ్వి చేతులో లాఠీ ఊపిస్తూ 'జారే, జా!' అన్నాడు. కళ్ళనీళ్ళతో ఇంటికి వెళ్ళి పడుకున్నాడు సుబ్బారావు.

ఉదయం లేచి స్టౌ మీద నీళ్ళు పెట్టి వెలుగుతున్న ఆ మంటవైపే చూస్తూ కూర్చున్నాడు సుబ్బారావు. ఏదో ఆలోచిస్తున్నది అతని మనస్సు అవ్యక్తంగా, నిర్లిప్తంగా కూర్చున్నాడు ఏ రకమైన కల్లోలమూ లేకుండా.

ఇంతలో వాకిలి తలుపు తట్టిన శబ్దమయింది. ఉలిక్కిపడి లేచాడు సుబ్బారావు. వెళ్ళి తలుపు తీశాడు – ఎదురుగా సర్వమంగళం.

నివ్వెర పోయాడు సుబ్బారావు.

'మీరు...మీరు' వణికిపోతున్నాడు ఈ హఠాత్సందర్శనానికి.

' అరే ఏమిటిది సుబ్బారావ్, నేనోయ్ నీ సర్వమంగళాన్ని. అదేమిటి? పెద్దపులిని చూసినట్లు వణుకుతావ్!'

'మంగళం,' అని గట్టిగా కౌగలించుకున్నాడు సుబ్బారావు. 'నీ దర్శనం లభిస్తుందనుకోలేదు... ఎన్నిసార్లు నీకోసం ప్రయత్నించానో దేవుడికే తెలుసు...'

'నాకు తెలుసు సుబ్బారావ్, నీ హృదయం...రా లోపలికి పోదాం.'

ఇద్దరూ లోపల కూర్చున్నారు. రెండు నిమిషాల నిశ్శబ్దం. మెల్లిగా సుబ్బారావు పెదవి విప్పి అన్నాడు – 'మంగళం ఈ రోజు నీవు నాతో భోజనం చెయ్యాలి'అని.

'నో...నో వీల్లేదు, సుబ్బారావ్! పది నిమిషాల్లో గవర్నరుతో నాస్తా, అనంతరం చారిత్రిక పరిశోధన సభలో ప్రసంగం. 12 గంటలకు ముఖ్య–మంత్రితో విందు. తరువాత పత్రికా విలేఖరులతో గోష్ఠి. మూడు గంటలకు ప్లేన్‌పై తిరిగి వెళ్ళడం...ఇదీ నా కార్యక్రమం.'

సుబ్బారావు ఇంకేమి మాట్లాడలేదు – లోనికి వెళ్ళి కాఫీ కలిపి తెచ్చి ఒక కప్పు చేతికి అందించాడు.

'మంగళం నేను పేదవాణ్ణి. ఇంతకంటే నీకేమి ఇవ్వలేను... నా మీద ప్రేమతో నన్ను గుర్తు చేసుకొని ఇంత దూరం, ఇంత పని తొందరలో కూడా వచ్చినందుకు ధన్యుణ్ణి.' ఇంకేమి అనలేదు.

సర్వమంగళం కాఫీ అరనిమిషంలో తాగివేశాడు. అప్పటికి అతడు వచ్చి అప్పుడే నాలుగు నిమిషాలు గడిచిపోయాయి. మరొక నూటయాభై లేక రెండి వందల సెకెండ్ల కన్న ఎక్కువసేపు కూర్చునే అవకాశం లేదు సర్వమంగళానికి.

'ఎలావుంది నీ వ్యవహారం?' ఇల్లంతా పరిశీలిస్తూ అడిగాడు సర్వమంగళం.

సుబ్బారావుకు తెలుసు తన వ్యవహారమంతా వినే తీరిక ఇప్పుడు సర్వమంగళానికి లేదని. ' బాగానే ఉంది' అన్నాడు ముక్తసరిగా. సుబ్బారావు ముక్తసరిగా చెప్పాలనే ఇలా చెప్పాడని గమనించాడు సర్వమంగళం.

'ఇంట్లో విలువైన వస్తువులు ఉన్నట్లు లేవే.' అన్నాడు సర్వమంగళం.

ఈ మాట ఎందుకన్నాడో సుబ్బారావుకు అర్థం కాలేదు. సర్వ–మంగళమే లేచి ఇల్లు పరిశీలిస్తూ ఒక గూటివద్ద నిలబడ్డాడు. గూట్లో ఒక రాచ్చిప్ప వుంది. బాగా దుమ్ము పట్టుకొని ఉంది. దానిని చేతిలోకి తీసుకున్నాడు. రాచ్చిప్పని అదిలించగానే అక్కడ పుట్ట పెట్టిన చెదలు కదల సాగాయి.

'సుబ్బారావ్, నాకీ రాచ్చిప్ప అమ్మేస్తావా?'

సుబ్బారావు సర్వమంగళం వెటకారానికి బాధ పడకపోయినా కొంచెం అదోలా అయినాడు.

' నేను పేదవాణ్ణి సర్వమంగళం.' అని మాత్రం అన్నాడు సుబ్బారావు.

సర్వమంగళం నవ్వాడు. గడియారం వైపు చూచాడు. ఇంకా సరిగ్గా 60 సెకెండ్లు, ఒక్క నిమిషం మాత్రం టైం ఉంది.

'దీని ఖరీదెంత?' సర్వమంగళం అడిగాడు.

సుబ్బారావు జవాబిచ్చాడు. 'అణా కూడా చెయ్యని ఈ వస్తువు ధర అడుగుతావేమిటి, సర్వమంగళం, ఎగతాళి కాకపోతే?'

'నో, నో అట్లా అనకు, సుబ్బారావ్ వస్తువుకు విలువ వస్తువులో లేదు. సమాజ నిర్ణయంలో ఉంది. సరే. ఆ సిద్ధాంతం ఇప్పుడు నీకెందుకు గాని, ఎంత అడుగుతావో అడుగు దీని వెల ఇస్తాను.'

'ఏం, రూపాయి అడగమంటావా ఏమిటి?' వెటకారంగా అన్నాడు సుబ్బారావు.

'నో, నో నూరు రూపాయలు అడుగుతావనుకున్నాను.

ఇంకా నయం, సర్వమంగళం, వెయ్యి రూపాయలడుగుతాననుకోలేదు నువ్వు. చాలా సంతోషం.'

'ఎక్సాక్ట్లీ కరెక్ట్, సుబ్బారావ్ ఇదిగో డబ్బు' జేబులోనుండి చెక్కుబుక్కు తీసి దాని మీద వెయ్యి రూపాయలు వేసి సంతకం చేసి, చెక్కు చింపి సుబ్బారావు కిచ్చి, 'వస్తా సుబ్బారావ్' అని బయలుదేరాడు.

సుబ్బారావు దిమ్మెర పోయాడు. అతని తల తిరిగుతూంది. ఏమి మాట్లాడాలో తోచడం లేదు.

'వెళుతున్నావా?' అని మాత్రం ఎలాగో అన్నాడు.

'ఔను నాకు తెలుసు, సుబ్బారావ్, ఈ వేళ తీరిక లేకపోతే రేపన్నా ఉండిపోమ్మని అడగాలని నీ కోరిక. క్షమించు. నీకు రాజకీయాలు అర్థం కావు. ఎంత ఎక్కువసేపు నేనీ ఊళ్ళో ఉంటే నా మార్కెటింగ్ ధర అంత ఎక్కువగా పడిపోతుంది. వస్తాను...టా...టా' రాచ్చిప్ప టేబిల్ మీద వున్న న్యూస్ పేపరులో చుట్టి చంకలో పెట్టుకొని గడప దిగాడు సర్వమంగళం. అరవై సెకెండ్లు అయిపోయాయి.

సుబ్బారావు వాకిలి దగ్గర నిలబడ్డాడు.

అప్పుడే జనానికి తెలిసిపోయింది సర్వమంగళం కారుపై ఇక్కడికి వచ్చాడని. ఆటోగ్రాఫులకోసం గుంపు గూడుతున్నారు. ఎదురు మేడ–మీద గబగబా కుంటుకుంటూ డాక్టర్ విష్ణుమూర్తి దిగి వచ్చాడు.'అయ్యా సర్వమంగళంగారూ, నా పేరు విష్ణుమూర్తి, నేను అండమాన్స్‌లో కూర్చొని తెలుగు సంస్కృతం నుండి పుట్టలేదని సిద్ధాంతం చేశాను. దానికి మీరు చారిత్రికాధారాలు సేకరించి పెట్టాలి. ఎంత డబ్బైనా ఫరవాలేదు.'

' అల్ రైట్, పానాకు లెటర్ వ్రాయండి, ఆలోచిద్దాం.' అంటూ రాచ్చిప్ప సీట్లో పెట్టుకొని, ' వస్తాను సుబ్బారావ్ అంటూ కారు పోనివ్వమని కోరాడు డ్రైవర్ని. కారు రాజభవన్ వైపు బయలుదేరింది. సుబ్బారావు స్థాణువులా నిలబడిపోయేడు.

* * * * * * * * * *

తరువాత మూడు నెలలకు సర్వమంగళం బలవంతపెడుతూ వ్రాసిన ఉత్తరం మీద సుబ్బారావు ఢిల్లీ వెళ్ళాడు. హోటల్ అశోకాలో దిగాడు సుబ్బారావు. సర్వమంగళం ఎయిర్ కన్డిషన్డ్ కారుపైన వచ్చి కలు–సుకున్నాడు. ఆ రోజంతా సుబ్బారావుతో ఖబుర్లు చెబుతూ గడిపాడు. సమాజానికి సర్వమంగళం మారాడే కాని, సుబ్బారావుకు మాత్రం అణు–వైనా సర్వమంగళం కొత్తవాడిలా కనబడలేదు...అదే మాట...అదే ధోరణి.

ఆ సాయంత్రం ఇర్వురు కలిసి ఒక ఎగ్జిబిషన్‌కు వెళ్ళారు. దాన్ని సర్వమంగళమే అవిష్కరించాలి. కేంద్రమంత్రి ఒకరు చిన్న ప్రసంగం చేశారు. పురావాస్తు ప్రదర్శన పరిశోధకాధ్యక్షులు శ్రీ సర్వమంగళంగారి అమూల్య సేవను ఆయన కొనియాడారు. అనంతరం ప్రదర్శన ప్రారంభమైంది. సర్వమంగళం దగ్గరే ఉండి అక్కడి వస్తువులను స్వయంగా వ్యాఖ్యానిస్తూ సుబ్బారావుకు చూపిస్తున్నాడు. అతిథులు ఈ సుబ్బారావే ఏ ఎంబాసిడ–రోనని భావించారు. లేకుంటే సర్వమంగళం స్వయంగా ఇలా చూపిస్తాడా? అన్నీ చూస్తూ ఒక చోటికి వచ్చి సుబ్బారావు నిలిచిపోయాడు. అక్కడ ఇంగ్లీషులో 'శాతవాహనుని రాచ్చిప్ప' అని వ్రాసి ఉంది.

ఇది ఆంధ్ర దేశం నుండి సేకరించానని, ఆంధ్ర శాతవాహన పుత్రుడు రుచి కోసం ఈ రాతి పాత్రలో పులుసు కాపించుకొనే వాడని వ్రాసి ఉంది. బాగా పరిశీలించి చాశాడు సుబ్బారావు. అచ్చంగా అది తన రాచ్చిప్పలాగే ఉంది. చేతితో కొంచెం పైకెత్తి చూచాడు. తన రాచ్చిప్పకొక రంధ్రం ఉంది, క్రింద భాగంలో. దీనికీ అదే రంధ్రం అదే చోట ఉంది. 'సర్వమంగళం!' అయోమయంగా అడిగాడు సుబ్బారావు.

సర్వమంగళం నవ్వాడు.'ఇశ్ దానిని తాకకూడదు, దాని ఇన్సూరెన్స ధర అయిదు వేలు.'

'అయిదువేల రూపాయలు.' అన్న కాగితం ముక్క రాచ్చిప్పకు వేలా–డగట్టి ఉంది.

'సర్వమంగళం, ఇక్కడవన్నీ ఈ శాతవాహనుల రాచ్చిప్పలవంటివేనా?' అని అమాయకంగా ప్రశ్నించాడు సుబ్బారావు.

'అన్నీ కాదులే...కొన్ని మాత్రం...నడు, నడు.' అంటూ ముందుకు నడిపిస్తూంటే సుబ్బారావు యాంత్రికంగా ముందుకు నడిచాడు.

* * * * * * * * * *


## Livingston Pediatrics
(Limited to infants children & adolescents)

**RAMALAKSHMI YERRAMILLI M.D.**

By Appointment

| | |
|---|---|
| 345 Livingston Ave. | 85 Brunswick Wood Dr. |
| New Brunswick | East Brunswick |
| NJ 08901 | NJ 08816 |
| (908) 246-7171 | (908) 238-6644 |

**Weekend and Evening Hours Available**

# KAMALA
*Food & Spices of Asia*

251 FRENCH STREET (ROUTE 27)
NEW BRUNSWICK, NJ 08901

**(908) 246 - 8262**
**Y.S. MURTHY**

* Full line of Indo-Pak & West Indies Groceries
* Jewelry, Semi-Precious Stones, Crystals
* Full range of video movies in Telugu, Hindi, Tamil, Malayalam, Kannada and Bengali
* Fresh Vegetables on Tuesdays & Fridays

**Please bring this AD and get 10% of your bill donated to a temple of your choice.**

**Open Seven Days A Week**
**Rain or Shine**
**9:00 AM to 8.30 PM**
**Free Parking on Big Daddy Parking Lot**
UPS Shipped on Mail Orders

## LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

*** SPECIALIZING IN DIABETES ***

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna
Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available



## ATTENTION PHYSICIANS!!!




MEDICAL CLAIMS PAPERWORK?
We take care of it all!




- Electronic claims processing
- Complete billing service
- Office computer assistance
- Electronic claims computer modules
- Payment made to doctor or patient
- Patient billing and paperless
- Insurance processing

MEDICAL CLAIMS SHOULD NOT BE A BURDEN.

EFFICIENT MEDICAL BILLING, INC.
P.O. Box 5745
Trenton, NJ 08638-0745
(609) 883-3989



# *Estate Planning*

**Ram Kolluri, CFP*** offers:

- Design of wills, trusts, and estate plans
- Two decades of experience
- Personalized service
- References of many satisfied customers
- Free initial consultation

**1-800-637-9955**

**Individual Asset Planning Corporation**
Financial Planning & Investment Advisors
103 Carnegie Center, Suite 100
Princeton, NJ 08540

* *Admitted to the Registry of Financial Planning Practitioners*

# ప్యూన్

'శైలజ'

ప్రసాద్ ఆ కంపెనీలో సీనియర్ ఇంజనీరు. తన క్రింద ఇంకో ఇద్దరు జూనియర్ ఇంజనీరులని వేసుకోవాలని, వచ్చిన అప్లికేషన్లు అన్నీ ముందర పెట్టుకుని, కేండిడేట్స్ వివరాలు చూస్తున్నాడు. ఒక అప్లికేషను మీద పేరు ఎ.వి.రామ్, కేర్ ఆఫ్ శ్రీ డి. రామానంద్ అని చదువుతూనే ఆయనకళ్ళు ఆ అక్షరాలమీద నిలచిపోయాయి, కాని ఆయన ఆలోచనలు గతంలోకి పరుగెత్తాయి. డి. రామానంద్ అంటే – మన దిగుమర్తి రామానంద్ – ఇంజనీరుగారేనా? తన వృద్ధికి, తను ఇంత వాడవడానికి ఒక విధంగా కారకులైన ఆయనే కాకూడదా? అయితే ఈ అబ్బాయి, అమ్మాయిగారి కొడుకు కావొచ్చు – అనుకుంటూ సెక్రటరీని పిలిచి, అప్లి-కేషను ఇస్తూ, సంగతులు వివరించి, ఆ అబ్బాయి పుట్టు పూర్వోత్తరాలు ఫోను చేసి కనుక్కుని, తనకు చెప్పమని చెప్పాడు.

'సింహాద్రి' అని కొందరి చేత, 'సింహాద్రయ్య' అని కొందరిచేత, 'నరసింహాద్రిగారు' అని కొందరిచేత వ్యవహరింపబడి, ఈ మధ్యనే రిటైరు అయి, కొడుకు దగ్గరికి వచ్చి ఉంటున్నాకూడా, తన అలవాట్లు మార్చు-కోకుండా, సాయంకాలం అయ్యేసరికి వీధి గదిలోకి పేపరు పట్టుకుని వచ్చి, కుర్చీలో నడుం వాలుస్తూ, కొడుకు కోసం ఓ కంట ఎదురు చూడ సాగారు. కొద్దిసేపట్లో కారు వీధి మలుపులు తిరగడం గమనించి, పేపరులో లీనం అయిపోయారు.

ప్రసాద్ ఇంట్లోకి వచ్చి, కాఫీ పట్టుకుని వచ్చి తండ్రి దగ్గరికి వస్తూ 'నాన్నగారూ! ఇవాళ ఓ విశేషం జరిగింది' అంటూ ఎదురుకుండా ఉన్న కుర్చీలో కూర్చున్నాడు. సింహాద్రి పేపరు మడిచి, కొడుకువైపు ప్రశ్నార్థకంగా చూసారు. 'ఇవాళ ఇంజనీరు కోసం కేండిడేట్ అప్లికేషన్లు చూస్తూవుంటే, అందులో డి. రామానంద్‌గారని కనిపించింది. ఎందుకేనా మంచిదని, సెక్ర-టరీని పూర్తి వివరాలు కనుక్కోమన్నాను. ఆయన మన రామానంద్‌గారే అని తేలింది' అంటూ ముగించాడు. నరసింహాద్రిగారు దిగ్గున కుర్చీలోంచి లేచి కూర్చున్నారు. ఆయన కళ్ళు, ప్రసాద్ కళ్ళు కలుసుకున్నాయి. మనస్సులు మటుకు కొన్ని సంవత్సరాలు వెనక్కి పరిగెట్టాయి.

రామానంద్‌గారు గవర్నమెంట్ ఇంజనీరు. చాలా నిక్కచ్చి మనిషి. నీతి, నిజాయితీకి ప్రాణం ఇచ్చే రకం! ఎవర్ని నొప్పించేవారు కాదు. తనకు చేతనయినంతవరకు ఇతరులకి సాయం చేస్తూ మంచితనంతో మెలిగేవారు. ఎక్కడా 'లంచాలు' పేరు ఆయన చుట్టుపక్కల వినిపించకూడదు. ఒకసారి ఏమయిందంటే, ఆయన్ని బెజవాడ దగ్గర ఓ వూరికి బదిలీ చేసారు. అక్కడ ఊర్లో పెద్ద పలుకుబడి వున్నవాళ్ళు, బాగా డబ్బున్నవాళ్ళు, లంచాలతో తమ పనులు చేయించుకునేవాళ్ళు ఎక్కువ! పైగా పచ్చి రక్తం తాగడానికి కూడా వెనుకాడని వాళ్ళున్నారని పేరు. ఈయనలాంటివాళ్ళు ఆ వూరు వెళ్ళి, మళ్ళీ ప్రాణాలతో వెనక్కి రాలేరని ప్రజలు అందరం భయపడ్డాం. ఏ హైదరాబాదో వెళ్ళి బదిలీ మార్పించుకునే ప్రయత్నం చెయ్యమని స్నేహితులు సలహా ఇచ్చారు. కాని, ఆయన ఒకరి మాట వినే రకమా అలాంటిది – ఆయన మంచితనం, పేరు, ఆయనకంటే ముందరే ఆ వూరు పరిగెట్టిందనీ, ఆయన అవసరం కావలసిన వాళ్ళు, ఆయన సాగిన రాచబాటలోనే ప్రయాణం చేసి, తమ పనులు పూర్తి చేసుకుంటారని, కంట్రాక్టర్లు నోరు, చేతులు కట్టుకుని తమ పనులు సక్రమంగా పూర్తి చేస్తారనీ, ఆయన మరింత మంచి పేరుతో వెనక్కి వస్తారనీ ఎవ్వరూ ఊహించలేదు.

రామానంద్‌గారికి లేక లేక ఒక అమ్మాయి కలిగింది. కాని ఆ కాన్పులో ఆయన భార్యకి చాలా అనారోగ్యం కలిగింది. ఆ పాపని చూసుకోడానికి ఒక మనిషి కావాల్సి వచ్చింది. ఒక ప్యూన్‌ని కాని ఓ పని మనిషిని కాని పెట్టుకోవాలని నిశ్చయించారు. ఒక తెలిసిన ఆయన రామా-నంద్‌గారి దగ్గరకి వచ్చి, తనకు తెలిసిన 17సంవత్సరాల కుర్రాడు ఉన్నాడు. అతనికి పని ఇప్పించి ఓ దారిలోకి తీసుకురండి. మంచివాడు, పరిస్థితులు బాగులేక ఉద్యోగం చేయాల్సి వచ్చింది అంటూ సింహాద్రిని ఆ ఇంట్లో కుదిర్చారు. అలా సింహాద్రి ఆ ఇంట్లో మనిషి అయిపోయాడు. ఇంజనీరుగారు కాని, ఆయన భార్యకాని ఎప్పుడూ అతన్ని ప్యూన్‌గా చూడలేదు. ఆ ఇంట్లో ఉన్న న్నాళ్ళు అతనూ అనుకోలేదు. పాప కూడా అతని దగ్గర బాగా చేరిక అయిపోయింది. ఎవ్వరి దగ్గర ఉన్నా సింహాద్రి కనిపిస్తే చాలు అతని చేతుల్లోకి వెళ్ళి పోయేది. సింహాద్రి పాలు పట్టాలి, ఫలహారం పెట్టాలి, షికారు తీసుకెళ్ళాలి, నిద్ర పుచ్చాలి – ఒకటేమిటి? రామానంద్‌గారు అంటూ ఉండేవారు 'సింహాద్రీ! కిందటి జన్మలో పాప నీ కూతురే సుమా!' అంటూ.

ఇలా సంవత్సరం గడిచింది. పాప సింహాద్రి సంరక్షణలో ముద్దుగా, బొద్దుగా, తెల్లగా తయారయింది. 'సింహాద్రి' అనడం రాని పాప సింహాద్రిని 'తాతీ' అని పిలవడం నేర్చుకుంది. అప్పటినుంచి అతని పేరు 'తాతీ' అయిపోయింది – ముఖ్యంగా పాపకి. ఇలా ఉంటూ ఉండగా, ఓ రోజు పాపకి ఒంటినిండా ఎర్రటి దద్దుర్లు వచ్చాయి. వెంటనే ఆసుపత్రికి తీసు-కెళ్ళారు. డాక్టర్లు మామూలు దద్దుర్లే అంటూ మందులు ఇచ్చారు కాని తగ్గలేదు. ఆఖరికి వేరే పట్నంలో ఉన్న పెద్దాసుపత్రికి తీసుకెళ్ళారు. అక్కడ అన్ని రకాల టెస్టులు చేసి అదోకరకమైన చర్మపు వ్యాధి అని, ఆ దద్దుర్లు అలా కనిపిస్తాయి కాని ఎవ్వరికి అంటుకోదని, కాని జాగ్రత్తగా చూసుకోవాలని, వారానికి రెండు రోజులు ఆసుపత్రిలో రోజంతా ఉంచి ఇంజక్షన్ అవి ఇవ్వాలని తేల్చారు. సరే! ఆ పనీ సింహాద్రికే తగిలింది. ఎంతో జాగ్రత్తగా పాపని చూసుకునేవాడు. అసలు ఇంకొకళ్ళు చేస్తే పాపకు నచ్చేది కాదు. 'తాతీవే చెయ్యాలి.' ఎలాగయితేనేం కొన్ని నెలల్లో పాప మామూలుగా అయిపోయింది.

పాప రెండవ సంవత్సరం పుట్టినరోజు ఎంతో బాగా చేసారు. అది అయిన మర్నాడు రామానంద్‌గారు సింహాద్రిని పిలిచి 'నువ్వు ఏమి అను-కోనంటే ఓ సంగతి చెబుతాను. జాగ్రత్తగా ఆలోచించి జవాబు చెప్పు. నువ్వు 10వ తరగతి చదివావనీ, మంచి కుటుంబంలో నుంచి వచ్చినా, పరిస్థితులు బాగా లేక ఈ ఉద్యోగంలో చేరావనీ తెలుసు. పాపని తప్ప నీకు ఎక్కువ పనేం చెప్పడంలేదు కదా! పాప పెద్దదవుతున్నది. పాపని కూర్చోపెట్టుకుని వీలయినప్పుడల్లా చదువుకుంటూ మెట్రిక్ పరీక్షకి కూర్చో. పని ఎక్కువ ఇవ్వకుండా జాగ్రత్తగా చూసుకుంటాం. అమ్మగారు, నేను ఏది కావాలసినా చదువులో చెబుతాం. ఫీజు కడతాను. పుస్తకాలు అవీ సంపాదించి పెడతాను. సరేనా!' అన్నారు.

సింహాద్రి ఆశ్చర్యంలోంచి తేరుకునేలోపునే ఆయనే మళ్ళీ 'నేను ఎన్నాళ్ళు ఈ ఊర్లో ఉంటానో నాకే తెలీదు. ఎప్పుడు గవర్నమెంట్ బదిలీ చేస్తుందో ఎలా తెలుస్తుంది? ఇలా అన్ని రకాల వారి ఇంట్లో ప్యూన్ పని చెయ్యడం కష్టం అందుకని డ్రైవింగ్ నేర్పిస్తాను. ఏ ఫీసులోనైనా డ్రైవరుగా పని చెయ్యొచ్చు' అన్నారు.

ఇంకో సంవత్సరంన్నర జరిగే లోపునే సింహాద్రి మెట్రిక్ పాస్ అవ్వడం, డ్రైవరుగా ఆయన ఆఫీస్‌లోనే చేరడం జరిగి పోయాయి. సింహాద్రి ప్యూన్ నించి డ్రైవరుగా మారిన రోజు పాప ఏడుపుకి అంతం లేదు. 'నన్ను వదలి వెళ్ళిపోకు తాతీ!' అంటూ సింహాద్రికి కూడా ఏడుపు ఆగలేదు. రామానంద్‌గారికి ఇంకో ఊరు బదిలీ అవ్వడం, ఉద్యోగరీత్యా ఇద్దరూ ఊర్లు మారడం జరుగుతూ వచ్చింది . కాని సింహాద్రి రామానంద్‌గారి కుటుం-బాన్ని మర్చిపోలేదు. అతని మనస్సులో దేవుని తర్వాత రామానంద్‌గారే మరి. వాళ్ళ క్షేమసమాచారాలు కనుక్కుంటూ, తన సంగతులు ఉత్తరాల ద్వారా తెలియపరుస్తూనే వున్నాడు.

మరి కొన్ని సంవత్సరాల్లో సింహాద్రి క్లర్కుగా మారడం, సింహాద్రయ్యగా

# DAMA VENKAIAH ASSOCIATES



TAXES, INSURANCE & PENSION SERVICES
(T.I.P.S)
EXPERTISE ON ESTATE TAXES

140-14 Laburnum Avenue
Flushing, NY 11355

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

మారడం జరిగింది. ఇలా 17 సంవత్సరాలు జరిగాయి. ఓ రోజు సింహాద్రయ్య ఇంటికి వచ్చేసరికి ఓ ఉత్తరం, శుభలేఖ కనిపించాయి. ఆ నెలాఖరుని పాప పెళ్ళి అనీ, తప్పకుండా రమ్మనీ! సింహాద్రయ్య మర్నాడే వారం రోజులకి సెలవ దరఖాస్తు పడేసి, పెళ్ళికి వెళ్ళడానికి సిద్ధమవసాగాడు. దగ్గరనే వుండి, పాప పనుల్లో సాయం చేస్తూ, మగ పెళ్ళివారిని కనుక్కుంటూ, పాప పెళ్ళి దగ్గర వుండి ఎంతో జాగ్రత్తగా చేయించాడు. ఆ రోజు రామానంద్ దంపతులకన్నా, సింహాద్రే ఎక్కువ కంట తడి పెట్టుకున్నాటి. అది సంతోషం, దుఃఖం తాలూకు కలయిక.

ఈ 17 సంవత్సరాలలో సింహాద్రి ఒక ఇంటివాడయ్యాడు. సంసారం పెరిగింది. ఊర్లోనూ, ఆఫీసులోనూ ఓ స్థానం సంపాదించగలిగాడు. ఇన్ని సంవత్సారాలయినా, అతని మనస్సులో రామానంద్‌గారి మాటే నిలచిపోయింది – అది ఆ రోజు అతను రామానంద్‌గారి ఇంటి నించి డ్రైవరుగా వెళ్ళిపోయిన రోజు. 'అయ్యా, మీ ఋణం తీర్చుకోలేనని' ఆయనకు నమస్కారం చేసినప్పుడు, ఆయన అన్న మాటలు 'సింహాద్రీ! అలా ఎప్పుడూ అనకు. నువ్వు జీవుతంలో బాగుపడి, పిల్లలకి మంచి చెడ్డలు నేర్పించి, వాళ్ళని బాగా చదివించి పెద్దవాళ్ళని చెయ్యి. నీకు చేతనయినంత వరకు అందరికీ సాయం చేస్తూ మంచిగా ఉండు' ఆయన మాటలని అక్షరాలా నడుపుతూ సింహాద్రి జీవితం సాగిస్తున్నాడు.

రెండు, మూడు సంవత్సరాలకి పాప దగ్గిరనించి ఉత్తరం వచ్చింది. తనకి పాప పుట్టిందనీ, ఆరు నెలలనీ, పుట్టింటికి పాపనితీసుకు వస్తున్నాననీ, పాపని చూడడానికి రమ్మనీ రాసింది. పాపకి పాపా! అనుకుంటూ తన నెరుస్తున్న జుట్టుని తడుముకుంటూ సింహాద్రి నవ్వుకున్నాడు.

'తాతీ' అంటూ ఎదురుగా వచ్చి, ఎంతో ఆప్యాయంగా పలకరించి భర్తకి గుర్తు చేసి, లోపలకి వెళ్ళి పాపని ఎత్తుకు వచ్చి చూపించింది. 'చూడు తాతీ! అంతా నా పోలికే కదూ'అంటూ. సింహాద్రి పాపని ఎత్తుకుని తను తెచ్చిన బహుమతులు ఇచ్చి, ఆడిస్తూ 'పాప బాగుంది కానీ, అమ్మాయిగారూ! పాపగా ఉన్నప్పుడు మీరే ముద్దుగా ఉండేవారు' అన్నాడు. రామానంద్‌గారు ఆ మాట విని మవ్వుతూ 'చూసావా ! నువ్వంటే సింహాద్రికి ఎంత అభిమానమో.'

అదే వాళ్ళని చూడడం. ఆ తరువాత సంవత్సరానికి బాబు పుట్టాడని తెలిసింది. ఆ తరువాత కాలంలో సింహాద్రి నరసింహాద్రిగా మారి హెడ్‌క్లర్క్‌గా ప్రమోట్ అయి, అలాగే రిటైర్ అయ్యాడు. దేవుని దయవల్ల పిల్లందరూ బుద్ధిమంతులయ్యారు. ఇదంతా రామానంద్‌గారి ఆశీర్వాదమే అని అతని మనస్సులో నాటుకు పోయింది. ఆ ఇంట్లో అందరికీ అందుకే రామానంద్‌గారంటే అంత గౌరవం. తనే ప్ర్యాన్‌గా వుండిపోతే! అని తల్చుకున్నప్పుడల్లా సింహాద్రికి ఆయనమీద రెట్టింపు గౌరవం కలుగుతూ వుంటుంది

పెద్దకొడుకుకు దూరంగా ఢిల్లీ బదిలీ అవ్వడం, రిటైరు అయిపోయి ఇక్కడికి అతనితో వెళ్ళి పోవడం జరిగాయి. ఇప్పుడు మళ్ళీ ఈ ఊరు రావడం, ఆయన ఈ వూర్లోనే ఉంటున్నట్లు ఇలా తెలియడం!

ప్రసాద్ 'నాన్నగారూ' అన్న మాటతో నరసింహాద్రి గతంలోంచి ప్రస్తుతానికి తిరిగి వచ్చాడు. వెంటనే కుర్చీలోంచి లేస్తూ 'వెళ్దాం పద అని గుమ్మం వేపు అడుగు వేసి, ఏదో గుర్తు వచ్చినట్టు టక్కున ఆగిపోయాడు.

'ప్రసాద్' అంటూ వెనక్కి తిరిగాడు, 'చూడు నేను ఇప్పుడు ఆయన దగ్గరికి వెళ్ళానంటే, నువ్వు ఎవరో తెలుస్తుంది. నువ్వు తన మనవడు అని ఇస్తాడేమో అని అతన్ని చేరనివ్వరు. అందుకే ఓ పని చెయ్యి. నువ్వు అతని క్వాలిఫికేషన్లు అవీ జాగ్రత్తగా చూడు. అవి నీకు నచ్చి, అతను ఈ ఉద్యోగం చెయ్యగలడు అని అనుకుంటేనే ఈ ఉద్యోగం ఇయ్యి. ఒక వేళ నువ్వు అతనికి ఉద్యోగం ఇవ్వడానికే నిర్ణయించుకుంటే, అతను జాయిన్ అయ్యాక నాకు చెబితే, అప్పుడే నేను ఆయన్ని చూడడానికి వెళ్తాను. వీలయినంత త్వరగా ఓ నిర్ణయానికి రా! ఆయన మనకు నేర్పించిన మంచి గుణాలు ఎప్పుడూ మర్చి పోవద్దు' అంటూ చెమ్మగిల్లిన కళ్ళని తుడుచుకుంటూ నరసింహాద్రి ఇంట్లోకి వెళ్ళిపోయాడు.


## FIND OUT SOMETHING YOU'VE NEVER KNOWN ABOUT YOUR MUTUAL FUNDS: HOW THEY'VE DONE FOR YOU.

Our new Mutual Fund Evaluation Service can show you how your mutual funds are *really* doing. Just answer a few questions about your funds, and you'll receive a personalized report revealing your approximate rate of return, including the effect of every transaction. It's something you won't find on most mutual fund statements. Or learn from any other single source.

Our objective month-end data (from CDA Investment Technologies, Inc.) will also show you whether you're exposed to more risk than you'd like—or less than you're willing to take.

The service covers over 2100 funds. And it's free. Call the number below and ask for your personalized evaluation.

**CALL (800) 457 - 5646**

**SHEARSON LEHMAN BROTHERS**

You can get there from here.℠

AMERICAN EXPRESS

Evaluations may be prepared only for current shareholders of a registered mutual fund. ©1992 Shearson Lehman Brothers Inc. Member SIPC.




- **22 kt. GOLD SETS**

EXCLUSIVELY DESIGNED With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
- **CHAINS, COINS etc.**
- **PEARLS • CORAL**
- **JADE • GARNET**
- **CRYSTALS etc.**

- **FASHION JEWELRY SETS**

(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

## CORAL & JADE NOVELTY INC.

80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

---

## Viswam Financial Services

*Thoga Viswam*

| | | |
|---|---|---|
| 826 Inman Avenue<br>Edison, NJ 08820 | (908) 396-4860<br>(908) 530-9312 | 25 Mechanic Street<br>Red Bank, NJ 07701 |

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

## ANSWERS TO TELUGU JYOTHI'S TWENTY QUESTIONS OF THE MONTH

1. Despite what you may think, they are excellent swimmers capable of speeds of 25 mph.
2. Emperor penguins are by far the largest at four feet tall.
3. Penguins are more at home in the water than on land and do not return to land to eat. They simply just do not know how to eat on land.
4. Although all penguins look trendy in their tuxedos and plummage which inspire such great names, majestic isn't a species.
5. Unfortunately this is true, it has been extinct since 1844.
6. The parakeet auk lives in the northern hemisphere.
7. Both blue and red-footed boobies have black bodies, but there is no green-footed booby.
8. Used in courtship to attract a mate, the male frigate bird's bright red pouch is almost the size of its body.
9. The next time you're in the great outdoors and you hear a blood-chilling cry, don't worry its probably just a loon.
10. Better get your radar dectector ready, loons can fly at 60 mph.
11. With the largest wingspan of any modern bird, the albatross can soar on ocean breezes for hours. But they aren't very good fliers when forced to use their own power.
12. An osprey circling over a lake will dive as much as 100 feet and snatch a fish, preferably trout, with its talons.
13. A pair of ospreys will use the same nest over and over again for a few decades. Their nest may become as large as five to six feet in the pairs lifetime.
14. Kingfishers are fishers, as the name implies, and like to live near water. But they live in holes burrowed in river banks and trees, not in nests.
15. The only time kingfishers meet is during courtship.
16. Skimmers literally fly an inch or two above the water surface (skimming), with their razor sharp lower bill in the water until they impale their prey.
17. Mallard ducks are grounded up to a month.
18. Used commercially in everything from jackets to pillows, down feathers are great natural insulation.
19. With no referance to the dish, a Peking duck is white.
20. Hopefully you've had the opportunity to see Canadian geese in their migratory V-shape or arrow formation.






● తెలుగు కళాసమితి న్యూజెర్సీ–రాజాలక్ష్మి ఫౌండేషన్ వారి కథల పోటీలో బహుమతి పొందిన కథ

# జయహో

**- సింహప్రసాద్**

అసుర సంధ్యవేళ.

మాస్టారింటికి సూర్రెడ్డి అనుచరులొచ్చారు హడావిడిగా.

సూర్రెడ్డి ఆ ప్రాంతపు యమ్మెల్యే. కొద్ది రోజుల క్రిందట జరిగిన మంత్రి వర్గపు మార్పుల్లో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. తదనంతరం ప్రథమంగా ఆ ప్రాంతాని కొస్తున్నారు. ఆ సందర్భంగా ఆయనకి భారీఎత్తున సన్మానాలు ఏర్పాటు చేశారు. అందుమీదట మంత్రిగారి మీద పద్యరత్నాలు రాయమని కోరడానికొచ్చారు.

సంగతి విని, ఎగిరి గంతేశారు మాస్టారు. ఆయన పద్య రత్నాలతో ఆశీర్వదింపబడని గొప్పింటి పెళ్ళి ఆ ఏరియాలో లేదంటే అతిశయోక్తి కాదు.

ఇప్పుడేకంగా మంత్రిగారి సన్మాన సభలో తన పాండిత్యం ప్రదర్శించే అవకాశం వెదుక్కుంటూ వచ్చింది మరి.

మంత్రిగారి చేత పట్టు శాలువాతో సత్కరింపజేస్తామని కూడా చెప్పేరు. దాంతో మాస్టారు వుబ్బి తబ్బిబ్బైపోయి ప్రింటింగు పనికూడా తనమీదే వేసుకున్నారు.

"పద్య రత్నాలంటున్నారు ఎవరి కళ్యాణం?" మాస్టారి భార్య నాంచారి అడిగింది.

"కళ్యాణంకాదే సన్మానం. మంత్రి సూర్రెడ్డిగారికి ఘన సన్మానం. మంత్రిగారి మీద పద్యాలు రాయమని వచ్చారే"

"ఏవిటేవిటీ! నిన్నమొన్నటిదాకా కల్లూ సారా అమ్మినాయనకి ఇవాళ పద్య రత్నాలు కావాల్సొచ్చాయా? హవ్వ!" బుగ్గలు నొక్కుకుంది.

"అతడెలాటి వాడైనా కావొచ్చు. కానిప్పుడు మంత్రి. అతడి సన్మాన సభలో పద్య రత్నాలు చదివే అవకాశం రావడం గొప్పకదూ? పైగా మంత్రిగారిచేత దుశ్శాలువ కప్పి సత్కరిస్తామన్నారు. ఎంత గౌరవమో చూడు. అదీగాక మంత్రిగారి ప్రాపకం లభిస్తే రేపు పెన్షనూ త్వరగా వస్తుంది, అబ్బాయికి వుద్యోగమూ లభిస్తుంది."

"సరి సర్లెండి అవతల కూర మాడిపోతోంది..."

"మంత్రి కటాక్షం అంటే నీకేదో వేళాకోళంగా వున్నట్టుంది. చూస్తూండు, ఎన్ని అద్భుతాలు జరుగుతాయో"

అవాళే పద్య రచనకి శ్రీకారం చుట్టారు మాస్టారు.

వినాయక స్తుతి అయ్యాక కలం ఆగిపోయింది. సూర్రెడ్డి గురించి ఏమని పొగట్టం? పొగడదగిన పనేదీ చేసిన దాఖలాల్లేవు. మరేమని రాయడం?

అది గమనించి నవ్వింది నాంచారి–"నుయ్యి తవ్వితే పొంగివచ్చే నీళ్ళలా కవిత్వం పొంగి రావాలండీ. పాపం మీరేం చేస్తార్లెండి. ఎడారిలో నుయ్యి తవ్వమన్నారాయె!'

పెళ్ళిళ్ళకి పద్యాలు రాసి ఆశీర్వదించారంటే అర్థముంది. వాళ్ళెలాటి వాళ్ళైనా చక్కగా కలిసి వుండాలనీ దేవుడు చల్లగా చూడాలనీ కోరితే పుణ్యమైనా దక్కుద్ది. ఇదేవిటండీ బలవంతపు బ్రాహ్మణ్యం!"

"అలాగే అనుకోగాని ఇంక నస సరిపెట్టు"

మొత్తానికేరకంగా కుస్తీలు పడితేనేంగాక పది పద్యాలు తయారు చేశారు మాస్టారు. గళమెత్తి పాడారు. చాలా బాగున్నాయని మెచ్చుకుంది నాంచారి.

"కాదన్న నీచేత ఔననిపించా. చూశావా కవి ప్రతిభ?"

"మీర్రాసింది గాంధీగారి మీద అనుకుని విన్నాన్లెండి"

ఖంగుతిన్నారు. అవాక్కై చూశారు. గుంభనంగా నవ్వుతోందామె.

ఎంత సత్యం!

మంత్రి సూర్రెడ్డి ఎలాటివాడని తను వర్ణించారో ఆ లక్షణాలన్నీ మహాత్ముడివి!

ఒళ్ళు జలదరించిందొక్కసారే. ఎంతో జుగుప్సగా అన్పించి కాగితాల్ని దాచేసి లేచారు.

సన్మానం రోజురానే వచ్చింది.

పొందూరు ఖద్దరు పంచె, బంగారు వర్ణపు చొక్కా, బిళ్ళంచు పైపంచె ధరించారు మాస్టారు. కరపత్రాలని సంచిలో పెట్టుకుని సభా స్థలికి వెళ్ళారు.

టౌన్ హాలు కొత్త పెళ్ళికూతుర్లా సింగారించుకుంది.

ఎటు చూసినా స్వాగత బ్యానర్లూ విద్యుత్ తోరణాల తళతళలూనూ. జనం చాలా మంది వచ్చారు. వస్తున్నారు. ఇహ అటు పోలీసులూ ఇటు పార్టీ వారూ చేస్తున్న ఆర్భాటానికి అంతే లేదు.

మరికాస్సేపటికి మంత్రిగారొస్తున్నారని ప్రకటించడమూ మందుగుండు సామాగ్రి పేలడమూ ఒకేసారి జరిగాయి.

గబగబా లోపలికెళ్ళబోతూ మంత్రించినట్టు ఆగిపోయారు మాస్టారు.

అంతవరకూ ఎక్కడున్నారో ఏమో వరదలా వచ్చేశారు ఆడవాళ్ళు. ఒకళ్ళూ ఇద్దరూ కాదు సుమారు మూడు నాలుగు వందల మంది. కాగడాలు ధరించారు కొందరు. సారా వ్యతిరేక నినాదాలు రాసి ప్లేకార్డులు పట్టుకున్నారు కొందరు.

సంసారాలు కూలుస్తోన్న సారాని నిషేధించాలంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేశారు మహిళలంతా.

బిక్కమొహాలతో నిలబడిపోయారు పోలీసులు ఏం చేయాలో తెలీక–తోచక.

అటు మంత్రీ.

ఇటు మహిళలూ.

ఒకర్నొకరు చూస్తూ–

మంత్రి పళ్ళు నూరారు.

మహిళలు గొంతు హెచ్చించారు.

ఇంతలో కొందరాడవాళ్ళు కొన్ని సారా పాకెట్లు తెచ్చి గుట్టగా పోసి నిప్పెట్టారు. భగ్గున భోగిమంటల్లా లేచాయి మంటలు.

కళ్ళెదుట సారా మండుతోంటే తన కుర్చీకెవరో నిప్పు పెట్టినట్టుగా మండిపడ్డారు మంత్రి సూర్రెడ్డి.

అతడింతటి వాడు కావడానికిక్కారణం అక్షరాలా సారా వ్యాపారం మరి! అతడ్ని యమ్మెల్యే చేసింది నీళ్ళలా పారిన సారా, చందాలిచ్చిన సారా కాంట్రాక్టర్లూనూ. అతడు



మంత్రి కావడానిక్కారణం సారా సిండికేట్.

కోపోద్రిక్తుడై పోలీసు అధికారుల వంక చూశారు.

కళ్ళతో ఆదేశాలిచ్చారు వాళ్ళు.

మహిళల మీద లాఠీలు స్వైర విహారం చేశాయి.

హాహాకారాలూ ఆర్తనాదాలూ–తిట్లూ శాపనార్థాలూ ప్రతిధ్వనించాయి.

కొందరు కూలబడ్డారు. చాలా మంది చెదిరిపోయారు.

ఒగురుస్తూ పోలీసులు సెల్యూట్ చేశారు.

గర్వంగా తలపంకించి ముందుకు నడిచారు మంత్రి సూర్రెడ్డి.

మాస్టారు మాత్రం ఒంటరిగా నిలబడిపోయారు.

కళ్ళముందేవేవో మసగ్గా దృశ్యాలు...సజీవ చిత్రాలు...

తాగివచ్చి అల్లరి చేస్తున్న బావగారు–దీనంగా వేడుకుంటున్న చెల్లెలు–దిగజారిన అతడి ఆరోగ్యం–శుష్కించిన చెల్లెలు–బిక్కు బిక్కుమని చూస్తున్న పిల్లలు–వీధినపడ్డ సంసారం–అప్పుల వాళ్ళ ఒత్తిళ్ళు–బంధు మిత్రుల చీదరింపులు–సారాకి ఆహుతైన బావగారు–దారిద్ర్యాన్ని భరించలేక పిల్లల్తో సహా నూతిలో దూకి ఆత్మహత్య చేసుకున్న చెల్లెలు...

"మాస్టారు వెంటనే స్టేజి మీదకొచ్చి పద్యరత్నాలు చదవాల్సిందిగా కోరుతున్నాం..."

మైకులోంచి అధ్యక్షులవారి విన్నపం మార్మోగింది.

మాస్టారు నడిచారు–లోపలికి కాదు. బయటికి–రోడ్డుమీదకి. సారాసురకాష్టం కాలుతున్న చోటుకి!

మంటల్లో తను రాసి అచ్చేయించిన కరపత్రాలని వేశారు.

మంటలు మరింత పెద్దవయ్యాయి.

పక్కకి చూశారు.

ఒక మహిళ–చెల్లెల్లాంటి మహిళ-

ఆమె నుదుట వెలుగుతున్న కుంకుమ బొట్టుని చూసి అనుకున్నారు "అర్ధరాత్రి సూర్యోదయ మయ్యిందని పద్యాలు రాస్తాను చెల్లీ. విజయం నీదే నీదే సారాసుర మర్దనీ! జయహే!"

■

# Sari Emporium & Sona Jewellers

A Unique Sari, Fabric, Gold & Gold Ornament Store

16 Marconi Avenue
1341 Corner of Oak Tree Road
Iselin, NJ 08830
(908) 283-4768

Exit 131 off Garden State Parkway - Left at light - First left - Right at the light - Two blocks and make a left and find the store in the shopping center.

## JYOTHI SILKS & JEWELS

**19 RUTGERS LANE**
**PARSIPPANY, NJ 07054**
**201-882-2829 FAX 201-575-4482**

*IMPORTERS AND DIRECT MARKETEERS OF*
*PURE KANCHIPURAM SILK SAREES,*
*FINE CREPE SILK SAREES &*
*JADES & RICE PEARLS*
*22K GOLD JEWELRY.*

EVERY SAREE IS ONE OF ITS KIND.

**ALSO**

WE TAKE ORDERS FOR CUSTOM MADE
**22K GOLD JEWELRY**
PURE SILVER ARTICLES, SILVER IDOLS & COINS
AS PER THE MODELS AVAILABLE WITH US OR
AS PER YOUR MODELS.

SPECIAL PRICES FOR
RELIGIOUS ORGANIZATIONS AND MARRIAGE PURCHASE.


THE TELUGU FINE ARTS SOCIETY, INC.
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

Telugu Fine Arts Society

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ______________________
Last First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ______________________
Last First

______________________
Maiden Name

CHILDREN/: DATE OF BIRTH ______________________

______________________

ADDRESS: ______________________
No. Street

______________________
City State/Zip Code

PHONE: ______________________
Home Office

OCCUPATION: ______________________
Member's Spouse's

**I do not have any objection to publish my name/spouse's name/children's names/children's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)**

SIGNATURE:____________________ DATE:__________

MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR
US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR
CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS

Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:
Dr. Murty P. Bhavaraju, 1061 Vail Road, Parsippany, NJ 07054

Children of the members automatically becomes members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

*********************************************

Change in Address:
Name:______________________
Address:______________________

City/State/Zip Code______________________

# For Financial Planning

## Contact Sekhar Vemparala

Our mission is to help clients achieve
their financial objectives
-prudently and thoughtfully-
through a long term relationship
with a trusted and
knowledgeable adviser.

Financial plans - Investment Portfolio Analysis
Tax Planning - Estate Planning - Pension Plans
Mutual Funds - Insurance - Life, Health, Disability

Contact Sekhar Vemparala for a complimentary
discussion of your needs

(800) 437-8526
(201) 447-3330

955 Lincoln Ave
Glen Rock NJ 07452

IDS
An American Express company

AMERICAN EXPRESS
®

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

Hours
Mon, Thurs, Fridays: 10 am - 7 pm
Tue, Wednesdays: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member
ASTA
American Society of Travel Agents